
@vaartanews @mvnewstv
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
www.mivaartanews.com
TGBIL/25/A0512
శుక్రవారం
18 సెప్టెంబర్ 2026
సూర్యాపేట, హైదరాబాద్
MANA MI VARTA NEWS
సంపుటి : 02
సంచిక :77
పేజీలు : 12 వెల : 5/-
LN MEDIA PUBLICATION PVT LTD
PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE |

వార్త
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
91-8522888459 9515342857



## సెమీకండక్టర్ గ్లోబల్ హబ్‌గా భారత్

- ఆవిష్కరణలు, పెట్టుబడులకు కొత్త అవకాశాలు
- వేగంగా పెరుగుతున్న మౌలిక వసతులతో లాజిస్టిక్స్, తయారీ రంగాలకు కొత్త బలంగా మారింది
- భారత్‌లో తయారవుతున్న చిప్‌లు దేశంతో పాటు ప్రపంచ మార్కెట్లకు చేరుతున్నాయి



## దేశ అభివృద్ధి అజెండాలో జాతీయ భద్రత చాలా కీలకం

- ఉగ్రవాదం విషయంలో భారత్ ఇక కేవలం ఖండనలకే పరిమితం కాదు- దీటుగా బదులిస్తోంది
- దేశ భద్రత, సరిహద్దు సవాళ్ల విషయంలో కీలక వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- జాతీయ భద్రతా సవాళ్లకు సంబంధించి ఇకపై భారత్ కేవలం దౌత్యపరమైన ఖండనలకే పరిమితం కాదని వెల్లడి
- దేశ చరిత్రలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన మోదీ నాయకత్వం నిజంగా చరిత్రాత్మకం

## పోరాట స్ఫూర్తితో
# ఆధునిక తెలంగాణ



- ప్రపంచం గర్వించే రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందాం
- అమరుల త్యాగాలతో రాష్ట్రాన్ని సాధించుకున్నాం
- ఆ చరిత్ర, ఉద్యమాల ఫలాలు ప్రజల్లో కనిపించాలి
- రైతుకు భరోసా ఉండాలి.. మహిళలు ఆర్థికంగా ఎదగాలి
- పేద బిడ్డకు మంచి చదువు, మంచి వైద్యం అందాలి
- యువతకు ప్రపంచంతో పోటీ పడే అవకాశాలు రావాలి
- నిజాం పాలనలో పలు రంగాల్లో హైదరాబాద్ పురోగతి
- ప్రజా పాలన దినోత్సవాల్లో ముఖ్యమంత్రి ప్రసంగం



హైదరాబాద్

అభివృద్ధి, సంక్షేమంతోపాటు ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం ప్రజా పాలనకు పునాదులని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ‘సెప్టెంబర్ 17 మనకు గతాన్ని మాత్రమే గుర్తు చేసే రోజు కాదు. మన బాధ్యతను కూడా గుర్తు చేసే రోజు. నిజాం రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్గం తెరుచుకున్న చారిత్రక ఘట్టం. సకల జనుల ఉద్యమం, ఎన్నో పోరాటాలు, అమరుల త్యాగాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. ఇప్పుడు ఆ చరిత్ర, ఆ ఉద్యమాల ఫలాలు ప్రజల జీవితాల్లో కనిపించాలి. రైతుకు భరోసా ఉండాలి. మహిళలు ఆర్థికంగా ఎదగాలి. అట్టడుగు వర్గాలకు న్యాయం జరగాలి. పేద బిడ్డకు మంచి చదువు, మంచి వైద్యం అందాలి. యువతకు ప్రపంచంతో పోటీ పడే అవకాశాలు రావాలి. అభివృద్ధి రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికీ చేరాలి. చరిత్రను మరిచిపోం. చరిత్ర దగ్గరే ఆగిపోం. ఆ పోరాట స్ఫూర్తితో ఆధునిక తెలంగాణను నిర్మించుకుందాం. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల భాగస్వామ్యంతో... తెలంగాణను ప్రపంచం గర్వించే రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందాం’అని అన్నారు. నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్‌లో గురువారం జరిగిన ప్రజా పాలన దినోత్సవాల్లో ముఖ్యమంత్రి మువ్వన్నెల జెండా ఎగురవేశారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన యోధులందరికీ ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ తరతరాల అణిచివేత, దోపిడీ, భూస్వామ్య, పెత్తందారీ విధానాలపై ధిక్కార - మిగతా 11లో

## 140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతకు కట్టుబడి ఉన్నాం

- అమెరికా ఆంక్షల బిల్లు ఆమోదంపై భారత్
- రష్యాపై ఆంక్షల బిల్లుకు ఆమోదంపై స్పందించిన భారత్
- ఆ బిల్లు గురించి తమకు అవగాహన ఉందన్న కేంద్ర విదేశాంగ శాఖ




## నాటి అసంఖ్యాక సవాళ్లకు
# హైదరాబాద్ చరిత్ర ప్రతిబింబం

- ఇదో రాజనీతిజ్ఞత, ధైర్యం, త్యాగాల గాథ
- దేశ స్వాతంత్ర్యోద్యమంలో ఓ కీలక ఘట్టానికి ముగింపు
- ప్రజా ఉద్యమంలో విద్యార్థులు, మేధావులు, సామాన్య పౌరుల భాగస్వామ్యం
- జాతీయ సమగ్రతకు బాటలు వేయాల్సిన ఆవశ్యకతను ఈ ఘట్టం గుర్తుచేస్తుంది
- హైదరాబాద్ విమోచన దినోత్సవంలో ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్




హైదరాబాద్

విభిన్న రాజకీయ పరిస్థితుల నడుమ ఎన్నో సంఘర్షణలకు గురైన ప్రజలను ఏకతాటి పైకి తేవడంలో ఒక నవ స్వతంత్ర దేశం ఎదుర్కొన్న అసంఖ్యాక సవాళ్లను హైదరాబాద్ చరిత్ర ప్రతిబింబిస్తుందని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చెప్పారు. ఈ పరిణామాలను రాజనీతిజ్ఞత, ధైర్యం, త్యాగాల గాథగా ఆయన అభివర్ణించారు. ప్రతి పౌరుడికీ సమాన స్థాయినిచ్చే రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య సౌధం నిర్మించే దిశగా నిరంతర, బృహత్తర ప్రక్రియ కొనసాగిందని అన్నారు. హైదరాబాద్ విమోచన నేపథ్యంలో సాగిన ప్రజా ఉద్యమాన్ని ఆయన కొనియాడారు. ఆనాడు విద్యార్థులు, మేధావులు, - మిగతా 11లో

## అటు కరవు, ఇటు వరదలు



- ఇంకిపోతున్న భూగర్భజలాలు
- ప్రపంచానికి నీటి గండం: డబ్ల్యూఎంఓ హెచ్చరిక
- భూమిపైన అన్ని ప్రధాన గ్లేసియర్స్ వేగంగా మంచును కోల్పోతున్నాయి
- ఐక్యరాజ్యసమితి డబ్ల్యూఎంఓ ఆందోళన
- కూడా అడుగంటిపోతున్నాయని స్పష్టం
- ఆసియా, ఆఫ్రికాల్లోనే పెను విపత్తులు సంభవిస్తున్నాయని హెచ్చరిక!

# డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా

**పట్టభద్రుల ఎన్నికల కోసం గతంలో ఓటున్న వారు కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలి**

- గ్రాడ్యుయేట్స్ ఓట్ల నమోదు కోసం ఈనెల 20న ఈసీ పబ్లిక్ నోటీసు
- నవంబర్ 6 వరకు పట్టభద్రుల ఓటరు దరఖాస్తుల స్వీకరణ
- గత జాబితాలో ఓటున్న పట్టభద్రులు కూడా మళ్లీ కొత్తగా ఫారం 8 సమర్పించాల్సిందే



హైదరాబాద్

రాష్ట్రంలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలకు ఈసీ కసరత్తు చేపట్టింది. మహబూబ్‌నగర్–హైదరాబాద్–రంగారెడ్డితో పాటు వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూలు ప్రకటించింది. ఎమ్మెల్సీలు వాణిదేవి, తీన్మార్ మల్లన్న పదవీకాలం మార్చితో ముగియనుండటంతో ఆ స్థానాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు కొత్తగా ఓటర్ల జాబితా తయారు చేయనున్నారు. ఈనెల 28న పట్టభద్రుల ఓట్ల నమోదు కోసం ఎన్నికల కమిషన్ పబ్లిక్ నోటీసు ఇవ్వనుంది. నవంబరు 6 వరకు ఓటు నమోదు కోసం పట్టభద్రుల నుంచి ఫారం 8 దరఖాస్తులు స్వీకరిస్తారు. నవంబరు 25న రెండు నియోజకవర్గాల్లో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తారు. నవంబరు 25 నుంచి డిసెంబరు 10 వరకు ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లను స్వీకరిస్తారు. డిసెంబరు 30న పట్టభద్రుల ఓటర్ల తుది జాబితాను ఈసీ ప్రకటించనుంది. గత జాబితాలో ఓటున్న పట్టభద్రులు కూడా మళ్లీ కొత్తగా ఫారం 8 సమర్పించాల్సిందేనని ఎన్నికల కమిషన్ స్పష్టం - మిగతా 11లో

## మంత్రి పదవి కంటే పీసీసీ పదవే పెద్దది

- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
- తనను ఎవరూ మంత్రి పదవి తీసుకోమని ఎవరూ అడగలేదు
- 'వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా నలుగురిని నియమిస్తాం
- ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ, జనరల్ కేటగిరీలకే ప్రాధాన్యత
- తెలంగాణ ఇంచార్జ్ ఎవరినేది అధిష్టానం నిర్ణయం



సంపాదకీయం

# రాహుల్ బలమా... బలహీనత

రాహుల్ గాంధీది భారత రాజకీయాల్లో ఒక నిలకడ లేని గ్రాఫ్! అది కొన్ని సార్లు పైకి, మరికొన్నిసార్లు కిందకి చలిస్తూ ఉంటుంది. అందుకే కాంగ్రెస్ పార్టీ గెలుపు అవకాశాలు సదా అనిశ్చితిలో ఉంటున్నాయి. దాని ప్రతికూల ప్రభావం 'ఇండియా కూటమి' మీద పనిచేస్తోంది. రాహుల్ ప్రాధాన్యతలు, ప్రవర్తన, మిత్రులతో సయోధ్య వంటి అంశాలు ఈ మొత్తాన్ని ప్రభావితం చేస్తున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మీడియా, సెఫాలజీ సంస్థల అంచనాలకు మించి కాంగ్రెస్, దాని మిత్రపక్షాలతో ఏర్పడ్డ 'ఇండియా కూటమి' మెరుగైన ఫలితాలు సాధించింది. దేశంలోని 16 ముఖ్య సెఫాలజీ సంస్థలు ఇండియా కూటమి సంఖ్య 150 దాటదని జోస్యం చెప్పినా, 240 స్థానాలు పొంది ఎన్‌డిఎకు గట్టి పోటీ ఇచ్చింది. 400 సీట్ల వారి కలల్ని కల్లలు చేసి, 290కి పరిమితం చేసింది. కానీ, తర్వాత జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి పక్షాలు దారుణంగా దెబ్బతిన్నాయి. సానుకూల ఫలితాలకు ఆస్కారమున్న మహారాష్ట్ర, హర్యానా, బెంగాల్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో కూడా చతికిలపడ్డాయి. ఇందుకు ప్రధానంగా రాహుల్ (గ్రాఫ్) నిలకడలేని తనమే కాకుండా మిత్రపక్షాలతో కాంగ్రెస్ అనుసరించే అస్పష్ట వైఖరి, వ్యూహ వైఫల్యాలూ కారణమే! ఇదంతా బిజెపికి, అది నేతృత్వం వహించే ఎన్‌డిఎకి పరోక్షంగా మేలు చేస్తోంది. 'మా స్టార్ క్యాంపెయినర్ రాహుల్ గాంధీయే' అనే కొందరు బిజెపి నేతల వ్యంగ్య వ్యాఖ్యల్లోని 'హాస్యం' కన్నా వాస్తవికతే జనాల్ని ఎక్కువ ఆలోచింపజేస్తోంది. రాహుల్ గాంధీ రాజకీయ ప్రగతి సూచీ స్థిరంగా ఉండకపోవడానికి ఆయన ప్రాధాన్యతలు, ప్రవర్తనే కారణమని మేధావులు, రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తారు. 2024 లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఎక్కువ జనాదరణతో ఉన్నారు. 2019 ఎన్నికల ముందరితో పోల్చి చూస్తే, 2024 ముందర పలు సర్వేల జనాదరణలో ప్రధాని అభ్యర్థిగా మోడీకి కొంత సమీపంలోకి రాహుల్ రాగలిగారు. అప్పటికి దేశాన్ని చుట్టేస్తూ ఆయన అడ్డంగా, పొడువుగా రెండు పాదయాత్రలు చేసి ఉన్నారు. ప్రభుత్వ విధానాలను సమర్థంగా ఎండగడుతూ పార్లమెంటులో చక్కని, ప్రభావవంతమైన ప్రసంగాలు చేస్తున్నారు. ప్రధాని మోడీకి, పారిశ్రామికవేత్త అదానీకి వీడదీయరాని బంధముందని చేసిన పార్లమెంట్ ప్రసంగం ఆకట్టుకుంది. కానీ, ఆ స్థిరత్వం 2024 ఎన్నికల తర్వాత కొనసాగలేదు. మారిన రాజకీయాల్లో నాయకుల అటెన్షన్ 24/7 గంటలు ప్రజలు ఆశిస్తున్న తరుణంలో, రాజకీయ ప్రక్రియ నుంచి రాహుల్ తరచూ 'సెలవుల'పై వెళ్లడాన్ని జనం వింతగా చూస్తున్నారు. 'ఇతనికి సీరియస్‌నెస్ లేదు' అనే వ్యాఖ్య జనంలో తరచూ వినిపిస్తోంది. భారత్‌లో పరిస్థితుల్ని ఎత్తిచూపుతూ విదేశాల్లో చేసిన విమర్శలు, వివాదాస్పద వ్యాఖ్యలు ఆయన పలుకుబడిని, నిబద్ధతని కొంత ఇరకాటంలో పెట్టాయి. ఆ క్రమంలో కిందకు జారిపోయిన రాహుల్ 'ఇమేజ్ గ్రాఫ్' ఇటీవల మళ్లీ ఊర్ధ్వముఖంగా సాగుతోంది. పాలక ఎన్‌డిఎ ఎదుర్కొన్న కొన్ని విపరిణామాలు, 'పేపర్ లీక్, 'చందాచోర్' 'జిడిపి గ్రోత్ రేట్ వివాదం' వంటి వాటిపై ప్రతికూలంగా వచ్చిన విస్తృత ప్రజాభిప్రాయం బిజెపిని ఇరుకున పెట్టడమే కాకుండా కాంగ్రెస్, దాని మిత్రపక్షాల విమర్శలకు కొంత వెయిటేజీ పెంచింది.. ఒకప్పుడు కాంగ్రెస్‌కు ఎంతో దన్నుగా ఉండి, కాలక్రమంలో, ముఖ్యంగా 2014 తర్వాత క్రమంగా దూరమైన దళితవర్గాల్ని పూర్తిగా తమవైపు తిప్పుకునే ప్రయత్నం జరుగుతోంది. 'దేశంలోనే అతిపెద్ద విపక్ష పార్టీ అధినేత (మల్లికార్జున్ ఖర్గే) కే ఈ గతిపడితే, ఇక దేశంలో సామాన్య దళితుల సంగతేమిటి?' అని రాహుల్ ప్రశ్నిస్తున్నారు. ఖర్గే పాల్గొన్న సభా వేదికను 'శుద్ధీకరణ' పేరిట ప్రక్షాళన చేసిన 'బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్, దళిత వ్యతిరేక భావజాలం' అంతా ఒకటే అని ఆయన ప్రచారం చేస్తున్నారు. ఆ వరుసలోనే, మహిళా బిల్లు కంటితుడుపు చర్య చేసి, అమలును నిర్లక్ష్యం చేస్తున్న ఎన్‌డిఎది పురుషాధిక్య 'మనుస్మృతి' భావజాలమని, వారు మహిళల రిజర్వేషన్ అమలు చేయరనే వాదనను ఆయన జనంలోకి తెస్తున్నారు. 'క్షాత్రోంకీ గూంజ్' విద్యార్థులు, యువజనుల సదస్సులకు హాజరై బిగ్గరగా వారి అనుకూల స్వరం వినిపించడం ద్వారా జన్-జీ. జన్- ఆల్ఫాను ఆకట్టుకునే ప్రయత్నం రాహుల్ చేస్తున్నారు. దాదాపు ఒకటిన్నర దశాబ్దాలుగా కాంగ్రెస్‌కు దూరమైన యువతను, ముఖ్యంగా కొత్త ఓటర్లను ఆకట్టుకుని, తమవైపు తిప్పుకునే వ్యూహంలో భాగమిది. తమ ఒత్తిడిపై దేశంలో కులగణనకు ఎన్‌డిఎ ప్రభుత్వం సిద్ధపడినా, ఒబిసిలకు న్యాయం చేయటం లేదనే విమర్శను కాంగ్రెస్ నాయకత్వం ఎత్తుకుంది. ఒబిసిలకు తాము అనుకూలమంటూ బిజెపి చేసుకునే ప్రచారం ఉత్తిదేనని, కులగణనలో ఎస్‌సి, ఎస్‌టిల మాదిరి బిసిలకు ప్రత్యేకంగా కాలమ్ పొందుపరచకపోవడాన్ని రాహుల్ తప్పుబడుతున్నారు. టిఎంసి, ఎన్‌సిపి, డిఎంకె, ఆప్.. తదితర పక్షాలతో, వివిధ రాష్ట్రాల్లో ఇది పలు సందర్భాల్లో రుజువయింది. సానుకూల వాతావరణంలో కూడా ప్రతికూల ఎన్నికల ఫలితాలకు ఈ సఖ్యత కొరవడటమే కారణం. ఇక ముఖ్యమైన ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాద్ (ఎస్‌పి) తో కాంగ్రెస్ సఖ్యత ఎలా ఉంటుంది? అన్నది కీలకం. 2029 సార్వత్రిక ఎన్నికలకు రెండేళ్ల ముందర అసెంబ్లీ ఎన్నికలు (ఫిబ్రవరి -2027) జరగాల్సిన యుపి ఏ రకంగా చూసినా ఇండియా కూటమికి ముఖ్యమైందే! 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్‌పి (36.6% ఓటు వాటా), కాంగ్రెస్ నేతృత్వపు యుపిఎ (2.33% ఓటు వాటా) విడివిడిగా పోటీ చేసి దెబ్బతిన్నాయి. 2024 లోక్ సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేసిన ఇండియా కూటమి, ఎస్‌పి 37, కాంగ్రెస్ 6, మొత్తం 43 ఎంపి స్థానాల (43.52% ఓటు వాటా) తో లబ్ధి పొందింది. వచ్చే ఎన్నికల్లో ఎటువంటి వైఖరి అనుసరించనున్నారు? అన్నది కీలకం. ఎస్‌పి అధినేత అఖిలేశ్ యాదవ్ పలు వ్యూహాలతో ముందుకు సాగుతున్నారు. పిచ్‌డే- దళిత్- అల్పసంఖ్యాక్/ పిడిఎ వ్యూహం ఆయన చేతిలో అస్త్రంగా ఉంది. బలహీనవర్గాలు (పిచ్‌డే)కు తోడు 'పి' అంటే 'పండిట్' కూడా అని ఇటీవలే ఒక సభలో వివరణ ఇచ్చిన అఖిలేశ్, బ్రాహ్మణ వర్గానికి చేరువ కావాలని చూస్తున్నారు. హిందుత్వ వాదనకు ఎస్‌పి వ్యతిరేకం కాదనే భావన వచ్చేలా.. 'సనాతన ధర్మం' ఈ దేశంలో ఐక్యత సాధించిందని కితాబిచ్చారు. ఒక వేదిక నుంచి 'హనుమాన్ చాలీసా' చదివారు. 'ఇటావా' నియోజకవర్గ పరిధిలో అఖిలేష్ చైర్మన్‌గా ఉన్న ఒక ట్రస్ట్ నిర్మిస్తున్న కేదారేశ్వర్ ఆలయం 2027 ఎన్నికలకు ముందరే ప్రారంభం కానుంది. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ వల్లెవేస్తున్న 'మనుస్మృతి' కాంగ్రెస్ అనుసరించే 'హిందూ వ్యతిరేక' వైఖరికి నిదర్శనమని చెప్పేందుకు బిజెపి ప్రచారాస్త్రమవుతుందా? యుపిలో ఇది అఖిలేశ్‌తో పొసగని పొత్తు వ్యూహమవుతుందా? కాంగ్రెస్ కొంచెం ఆలోచించుకోవాలి!.

# కార్పొరేట్ చేతిలో మీడియా బందీ

ఇటీవల ఓటీటీలో తెలుగులో అందుబాటులో ఉన్న మలయాళ రాజకీయ చిత్రం 'ప్రతిఛాయ' చూశాను. రాజకీయ ఎత్తుగడలు ఎంత సంక్లిష్టంగా ఉంటాయో ఈ సినిమా ఆసక్తికరంగా చూపించింది. అయితే ఈ సినిమాలో నన్ను ఎక్కువగా ఆలోచింపజేసిన అంశం -- కార్పొరేట్ సంస్థలు రాజకీయాలను, ముఖ్యంగా మీడియాను తమ చేతుల్లోకి తీసుకున్నప్పుడు ప్రజాస్వామ్యంపై పడే ప్రభావం. సినిమాలో ఒక సందర్భంలో వచ్చే సంభాషణ ఇలా ఉంటుంది. కార్పొరేట్ కంపెనీలకు సొంతంగా మీడియా ఉంటే నిజం అబద్ధం అవుతుంది. అబద్ధం నిజం అవుతుంది. ఇది అక్షరాలా నేటి వాస్తవం.

ఒకప్పుడు మీడియా అంటే ప్రజల గొంతుకగా ఉండేది. ప్రభుత్వాలను ప్రశ్నించడం, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, అధికారంలో ఉన్నవారి తప్పులను బయటపెట్టడం దాని ప్రధాన బాధ్యత. కానీ మీడియా సంస్థలే భారీ కార్పొరేట్ సంస్థల ఆధీనంలోకి వెళ్లినప్పుడు పరిస్థితి పూర్తిగా మారుతుంది. ఏ వార్తను ఇవ్వాలి? ఎలా ఇవ్వాలి? దేనికి ప్రాధాన్యత ఇవ్వాలి? దేనిని ప్రజలకు దూరంగా ఉంచాలి? అనే నిర్ణయాలను ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలు శాసించే ప్రమాదం ఉన్నది. మన దేశంలో పదేండ్లలో ప్రధాన మీడియా సంస్థల్లో అనేకం పారిశ్రామికవేత్తలతో సంబంధం ఉన్న కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి వెళ్లిన పరిస్థితిని మనం చూస్తున్నాం. వారికి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ అండదండలు ఉన్నాయి. అలాంటి యాజమాన్య మార్పుల నేపథ్యంలో మీడియా ఎలాంటి వార్తలకు ప్రాధాన్యత ఇస్తున్నది? ఎలాంటి వార్తలను విస్మరిస్తున్నది? అనేది ప్రతి పౌరుడూ గమనించాల్సిన అంశం.

రూపాయి విలువ పతనం, విపరీతంగా పెరుగుతున్న ధరలు పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. కుటుంబాల ఆదాయం పెరగలేదు. రోజువారీ అవసరాల ఖర్చులు ఆకాశాన్నంటుతున్నాయి. సామాన్యుల నిత్య జీవితాలు భారంగా మారిపోయాయి. కానీ ఈ సమస్యలపై నిరంతర చర్చ, లోతైన విశ్లేషణ, ప్రభుత్వాన్ని నిలదీసే ధైర్యం మీడియాలో ఎంతవరకు కనిపిస్తున్నది? విద్య, వైద్య రంగాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో వైఫల్యాలు, నాణ్యమైన విద్య, వైద్యం సామాన్యుడికి అందకపోవడం, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో వైఫల్యం వంటి కోట్లాది మంది జీవితాలను ప్రభావితం చేసే అంశాలపై ప్రభుత్వాలను ప్రశ్నించాల్సిన బాధ్యత మీడియాపై ఉన్నది.



కానీ ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి అసంబద్ధ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం, ప్రజల్లో ఉద్వేగాలను రెచ్చగొట్టే వార్తలను విస్తృతంగా ప్రచారం చేయడం, ప్రతిపక్షాల ప్రభుత్వాలు వారి వారి రాష్ట్రాల్లో మంచి పాలన అందిస్తుంటే ఓర్వలేక వారిపై ఆరోపణలు గుప్పించి, వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకొని కక్షపూరితంగా వ్యవహరించడం, ఇతర పార్టీలకు చెందిన నాయకులను బెదిరించి వారి పార్టీలో చేర్చుకోవడం మనం చూస్తున్నాం. వీటిపైనా మీడియాలో చర్చలు ఉండడం లేదు.

ధరల పెరుగుదల, నిరుద్యోగం, విద్య, వైద్యం, ఉపాధి వంటి జీవన ప్రమాణాలను నిర్ణయించే అంశాలపై ప్రజలు ప్రశ్నలు అడుగకుండా, వారిని నిరంతరం భావోద్వేగ అంశాల చుట్టూ తిప్పడం ఒక రాజకీయ వ్యూహంగా మారింది. ఇది యువతను, మధ్యతరగతి ప్రజలను ఒక మత్తులో ఉంచి విచక్షణ కోల్పోయేలా చేస్తున్నది. మన రాష్ట్రంలో కూడా ఇదే జరిగింది. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, మంచిని మరుగుపరిచి, అబద్ధాలను ఓ వర్గం మీడియా ప్రచారం చేసింది. కాంగ్రెస్ అలవికాని హామీలు ఇచ్చి మభ్యపెట్టడం వల్ల ప్రజలు మోసపోయారు. ఫలితంగా నేడు జనం నానా ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా మారిపోయింది. తెలంగాణ అభివృద్ధి గ్రాఫ్ పూర్తిగా పడిపోయింది. ఒకవేళ మీడియా స్వేచ్ఛాయుత వాతావరణంలో పనిచేసి ఉంటే ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నం అయ్యేవి కావు. ప్రజాస్వామ్యం మరింత బలంగా ఉండేది.

ప్రజాస్వామ్యంలో మీడియా అంటే కేవలం వార్తలను అందించే సంస్థ కాదు. అది ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య కీలకమైన వారధి. ప్రభుత్వం, ప్రతిపక్షంలో ఎవరు తప్పు చేసినా మీడియా ప్రశ్నించాలి. కార్పొరేట్ సంస్థలు తప్పు చేస్తే కూడా ప్రశ్నించాలి. మీడియా కార్పొరేట్ ప్రయోజనాలకు లొంగకుండా ప్రజా ప్రయోజనాలకు అద్దంగా నిలిచినప్పుడే, నిజం నిజంగానే ఉంటుంది. నిజమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. లేకపోతే ప్రతిఛాయలో చెప్పినట్టుగా నిజం అబద్ధంగా మారుతుంది, అబద్ధం నిజంగా మారుతుంది. అప్పుడు ప్రమాదం ఒక వార్తకు, ఒక ప్రభుత్వానికి, ఒక పార్టీకి మాత్రమే కాదు. ప్రజాస్వామ్యానికే ప్రమాదం. అందుకే ప్రజలు కూడా వార్తలను గుడ్డిగా నమ్మకుండా, ఎవరు, ఏ విషయాన్ని, ఎందుకు చెప్తున్నారు? ఏ విషయాన్ని చెప్పడం లేదు? అనే ప్రశ్నలు వేసుకోవాలి. విజ్ఞతతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. అప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది.

# బ్రిటన్‌లో వేర్పాటు భేరి!

బ్రిటిష్ వలస పాలకులు తాము తప్పుకున్న మరుక్షణం భారత్ చిన్నాభిన్నం కావటం ఖాయమని జోస్యం చెప్పారు. ఇప్పుడు ఆ దేశమే ముక్కలయ్యే స్థితి ఏర్పడింది. మొన్న సోమవారం స్కాట్లాండ్, వేల్స్, నార్తర్న్ ఐర్లాండ్ ఫస్ట్ మినిస్టర్‌లు(మన దగ్గర సీఎంల హోదాతో సమానం) అనధికార సమావేశం జరిపి, తమ స్వాతంత్ర్య ఆకాంక్షను వ్యక్తం చేసే ప్రకటనపై సంతకాలు చేశారు. దేశం కలిసుండాలా, విడిపోవాలా అనేది... అందుకు అనుసరించాల్సిన పద్ధతేమిటన్నది లండన్‌లోని జాతీయ పార్లమెంటు మాత్రమే నిర్ణయించాల్సిన అంశం కాబట్టి, ఇప్పటికప్పుడు దీనివల్ల జరిగేదేమీ ఉండదు. కానీ ఆర్థిక సంక్షోభాలు అగ్రరాజ్యాల్ని సైతం ఎలా కుదిపేస్తున్నాయో చెప్పడానికి తాజా పరిణామం ఉదాహరణ. అమెరికాపై పాతికేళ్లనాడు ఉగ్రదాడి జరిగినప్పుడు 3,000 మందిని పొట్టనబెట్టుకోవడం మినహా ఆ ఉగ్రవాదులు సాధించిందేమిటన్న ప్రశ్న వినబడింది. అటు తర్వాత అమెరికా సవ్యంగావుంటే ఉగ్రవాదం అంతరించేది. కానీ జరిగిందంతా అందుకు భిన్నం. అప్పట్లో అందరినుంచీ అమెరికాకు మద్దతు లభించింది. కొత్తగా అధికారంలోకొచ్చిన రష్యా అధినేత పుతిన్ అమెరికా ప్రారంభించిన 'ఉగ్రవాదంపై యుద్ధా'నికి సంపూర్ణ మద్దతు ప్రకటించి, తాలిబన్ల వేటకు మధ్య ఆసియాలోని పూర్వపు సోవియెట్ సైనిక స్థావరాల వినియోగానికి ఉదారంగా అనుమతించారు. నాటో ఆవిర్భవించి అప్పటికి యాభైయ్యేళ్లు దాటగా... అందులోని మొదటి క్లాజు 'సమష్టి రక్షణ'ను తొలిసారి ఉపయోగించి ఆ సంస్థ అమెరికాకు బాసటగా నిలిచింది. ఇలా చిన్నా పెద్దా దేశాలన్నీ తాలిబన్‌ల వేటకు తోడ్పడ్డాయి.

కానీ దీన్ని అమెరికా దుర్వినియోగం చేసింది. మానవహక్కుల ఉల్లంఘన సంగతలా వుంచి ఇరాక్ మొదలు పలు దేశాలపై విరుచుకుపడి ధ్వంసరచనకు, మారణహోమాలకు పాల్పడింది. లక్షల కోట్ల డాలర్లను మంచినీళ్లప్రాయంగా ఖర్చు చేసింది. ప్రతీకారేచ్ఛ క్రమంలో తాను దివాలా తీస్తున్నాననీ, నమ్ముకున్న వారిని నట్టేట ముంచుతున్నాననీ, చైనాపై కన్నేసి వుంచాలన్న సంగతి మరిచాననీ గ్రహించలేక పోయింది. ఉగ్రదాడికి ముందు మిగులు బడ్జెట్‌లో ఉన్న అమెరికా ఇప్పుడు 40 లక్షల కోట్ల డాలర్లకుపైగా అప్పుల్లో కూరుకుపోయింది. కరోనా మహమ్మారి పాత్ర కూడా



ఇందులో ఉండొచ్చు గానీ... విచక్షణారహిత యుద్ధాల పరంపరే దాన్ని ఈ స్థితికి చేర్చింది. 'తిలా పాపం తలా పిడికెడు' అన్నట్టు యుద్ధాల్లో పాలుపంచుకున్న నాటో బలహీన పడింది. అన్ని దేశాలూ ఆర్థిక సుడిగుండంలో చిక్కుకున్నాయి. ఈ కష్టాల పరంపరనుంచి గట్టెక్కటం కోసమే ఆరేళ్ల క్రితం ఈయూ నుంచి బ్రిటన్ బయటికొచ్చింది. బ్రెగ్జిట్ రిఫరెండమ్‌లో దీన్ని నార్తర్న్ ఐర్లాండ్, స్కాట్లాండ్ ప్రజానీకం తిరస్కరించారు. కానీ వారి అభీష్టానికి విలువ లేకుండాపోయింది. ఇప్పుడు బ్రిటన్‌నుంచి విడిపోవటంతోపాటు ఈయూలో చేరటం కూడా ఈ ముగ్గురు అధినేతల ఎజెండా. చారిత్రకంగా మన రాష్ట్రాల కన్నా వేల్స్, నార్తర్న్ ఐర్లాండ్, స్కాట్లాండ్ భిన్నమైనవి. వేల్స్‌ను 13వ శతాబ్దంలో ఇంగ్లండ్ ఆక్రమించుకుంది. రాచరికాలు చుట్టరికం కలుపుకోవటంతో స్కాట్లాండ్,ఇంగ్లండ్ కలిసి ప్రయాణించి వందేళ్ల తర్వాత కలిసి 1703లో గ్రేట్ బ్రిటన్‌గా ఏర్పడ్డాయి. 1801లో దానిలో చేరిన ఐర్లాండ్ 1921లో విడిపోయింది. కానీ ఉత్తర ప్రాంతంలోని ఆరు కౌంటీలు యూకేలోనే కొనసాగుతామన్నాయి. బ్రిటన్ తప్పుడు నిర్ణయాలతో అన్ని ప్రాంతాలనూ భ్రష్టు పట్టించటంతోపాటు, వాటి అధికారాలను కుదిస్తూవచ్చింది. పన్నుల ఆదాయాన్ని సరిగా పంచక 90 దశకం చివర్లో హామీ ఇచ్చిన స్వయంప్రతిపత్తి హోదాకు ముప్పు తెస్తోందన్నది వాటి అభిప్రాయం. నిరుద్యోగం, జనాభా క్షీణతపై తమకు సరైన నిర్ణయాధికారాలు లేవని వాటి ఫిర్యాదు. సంక్షోభాలు చుట్టుముట్టినప్పుడైనా సక్రమంగా వ్యవహరించటం చేతకాకపోతే అవి మరింత ముదురుతాయి. ఫెడరల్ వ్యవస్థను నీరుగార్చి ప్రశాంతంగా మనుగడ సాగించాలనుకోవటం చెల్లదని బ్రిటన్ పాలకులు గుర్తించకపోతే... ఇప్పటికి కేవలం రాజకీయ హెచ్చరికగానే తలెత్తిన ఈ నిరసన ఆ ప్రాంత జనాభాను తాకడానికి ఎన్నాళ్లో పట్టదు. అప్పుడు బ్రిటన్ లండన్‌గా మిగిలిపోక తప్పదు. చేసిన పాపాలు శాపాలై వెంటాడ తాయంటారు. మనతో సహా అనేక దేశాలను పీల్చిపిప్పిచేసిన బ్రిటన్ ఇప్పుడు ఇల్లు చక్కదిద్దుకోగలదా అన్నది వేచిచూడాలి.

## 'నూరుశాతం' తప్పుడు చర్య

తీసుకునే నిర్ణయాలన్నీ వికటిస్తున్న వైనం కనబడుతూనే ఉన్నా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు తత్వం బోధపడలేదు. ఉక్రెయిన్‌పై రష్యా సాగిస్తున్న యుద్ధాన్ని నిలువరించే పేరిట ఆ దేశంపై మరిన్ని ఆంక్షలు విధించటానికీ... దాన్నుంచి ముడి చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తూ ఆర్థికంగా తోడ్పడుతున్న భారత్, చైనాలపై వంద శాతం సుంకాలు విధించటానికీ అనుమతించే బిల్లును ఆయన ప్రభుత్వం ప్రతినిధుల సభలో ఆమోదింపజేసుకుంది. గత నెల ఇదే బిల్లుకు సెనేట్ ఓకే చెప్పింది. తాజా ఆమోదంతో ఈ ఆంక్షల బిల్లుకు అమెరికన్ కాంగ్రెస్ అంగీకారం తెలిపినట్టయింది. దీనిపై ట్రంప్ సంతకం చేశాక చట్టంగా మారుతుంది. ఆ అధికారాన్ని ట్రంప్ వినియోగిస్తారా లేదా అన్నది చూడాల్సివుంది. రెండోసారి అధికారంలోకొచ్చాక రష్యాపై ట్రంప్ విధించ దల్చుకున్న ఈ ఆంక్షలు అత్యంత కీలకమైనవి. ఈసారి ఆంక్షలన్నీ రష్యా ఇంధన, రక్షణ రంగాలే లక్ష్యంగా రూపొందించారు. తన అభీష్టానికి విరుద్ధంగా ఇరుగు పొరుగు దేశాలు నిర్ణయాలు తీసుకుంటే వాటితో ద్వైపాక్షిక వాణిజ్యంతోసహా వివిధ బంధాలన్నిటినీ తెంచుకోవటం ఏ ప్రభుత్వమైనా చేసే పని. కానీ 'తన చావు జగత్ప్రళయమ'న్న రీతిలో ఆ పనే అందరూ చేసితీరాలనే డిమాండ్ మూర్ఖత్వం. అంతర్జాతీయంగా 80 ఏళ్ల క్రితం కుదిరిన ఒడంబడిక ప్రకారం దురాక్రమణ యుద్ధాలకు పాల్పడే దేశంపై ఎలాంటి చర్యలు అవసరమో ఐక్యరాజ్యసమితి, భద్రతామండలి నిర్ణయిస్తాయి. రష్యా తప్పు చేస్తున్నదని అమెరికా భావిస్తే ఆ వేదికలద్వారా ఒత్తిళ్లు తీసుకురావాలి. అలా చేయలేననుకుంటే తనవరకూ ఇష్టానుసారం చేసుకోవచ్చు. అసలు ట్రంప్ అత్యుత్సాహంతో అమలు చేస్తున్న సుంకాల విధానంపై అమెరికాలోనే ఏకాభిప్రాయం లేదు. రష్యాపై కఠిన చర్యల్ని సమర్థిస్తున్న డెమోక్రాట్లు సైతం ట్రంప్‌కు అతిగా అధికారాలు కట్టబెట్టడాన్ని ప్రశ్నిస్తున్నారు. ఇలా ఏకపక్ష అధికారాలు అప్పగిస్తే దేశ ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని హెచ్చరిస్తున్నారు. మన దేశం గతంకన్నా దృఢంగా వ్యవహరించటం హర్షించదగ్గది. ప్రస్తుత విధానాన్ని విడనాడబోమనీ, మార్కెట్ చలనాలను నిర్దేశించే ధరవరలు, సరఫరా, డిమాండ్ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని భిన్న మార్గాల్లో చమురు కొనుగోలు చేయడం కొనసాగిస్తామనీ స్పష్టంచేసింది. వంద శాతం సుంకాలపై అమెరికా చర్యకు దిగితే ద్వైపాక్షిక సంబంధాలపై వాటి ప్రభావం పడుతుందని ఇప్పటికే అమెరికాకు తెలియ జేశామని తెలిపింది.

# మైనార్టీల సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు రావాలి

**– వక్ఫ్ భూముల పరిరక్షణ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు, ఇమామ్--మౌజన్ వేతనాల పెంపు తక్షణం చేపట్టాలి: ఆవాజ్ రాష్ట్ర కమిటీ**

ఆవాజ్ రాష్ట్ర కమిటీ సమావేశం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణలో మైనార్టీలు ఎదుర్కొంటున్న పలు సామాజిక, విద్యా, ఆర్థిక, మతపరమైన సమస్యలపై విస్తృతంగా చర్చించారు. సూర్యాపేట జిల్లా నుంచి ఆవాజ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సయ్యద్ షాకీర్ హుస్సేన్ సమావేశంలో పాల్గొని సూర్యాపేట జిల్లాతో పాటు రాష్ట్రంలోని మైనార్టీల సమస్యలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకువచ్చారు.

సమావేశంలో ముఖ్యంగా వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణ అంశంపై ఆవాజ్ రాష్ట్ర కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. వక్ఫ్ భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వక్ఫ్ ఆస్తుల రికార్డులను పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేసి, అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేసింది. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కేవలం ముస్లిం సమాజానికి సంబంధించిన అంశం కాకుండా, చట్టబద్ధమైన ఆస్తులను కాపాడాల్సిన ప్రభుత్వ బాధ్యతగా చూడాలని సూచించింది.

మైనార్టీ గురుకులాల పరిస్థితిపై ఆందోళన

రాష్ట్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలల నిర్వహణను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సమావేశం అభిప్రాయపడింది. విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి, భోజనం, భద్రత కల్పించడంతో పాటు ప్రతి జిల్లాలో గురుకులాలకు సొంత భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేసింది.

ప్రస్తుతం మైనార్టీ గురుకుల విద్యాసంస్థలు సొంత భవనాల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, తాత్కాలిక భవనాలు లేదా అద్దె భవనాలపై ఆధారపడటం వల్ల విద్యార్థులకు పూర్తి స్థాయి సౌకర్యాలు అందడం లేదని పేర్కొంది.




ఇమామ్--మౌజన్‌ల వేతనాలు పెంచాలి

మసీదుల్లో సేవలందిస్తున్న ఇమామ్‌లు, మౌజన్‌ల గౌరవ వేతనాలను పెంచడంతో పాటు ప్రతి నెలా క్రమం తప్పకుండా చెల్లించాలని ఆవాజ్ డిమాండ్ చేసింది. ప్రస్తుతం వేతనాలు ఆరు నెలలకు ఒకసారి చెల్లించడం వల్ల కుటుంబాలను పోషించుకోవడంలో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. వారికి నెలనెలా వేతనాలు అందే విధంగా ప్రత్యేక చెల్లింపు వ్యవస్థను ఏర్పాటు చేయాలని, పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణంగా గౌరవ వేతనాలను సవరించాలని కోరింది.

ముస్లిం స్మశాన వాటికలకు ప్రహరీ గోడలు నిర్మించాలి

రాష్ట్రంలోని ముస్లిం గ్రేవ్‌యార్డులు/కబ్రిస్తాన్‌లకు ప్రహరీ గోడలు నిర్మించి, భూములను రక్షించాలని సమావేశం డిమాండ్ చేసింది. అనేక ప్రాంతాల్లో కబ్రిస్తాన్ భూములకు సరైన రక్షణ లేకపోవడం వల్ల ఆక్రమణలకు అవకాశం ఏర్పడుతోందని పేర్కొంది.

ప్రతి జిల్లాలో ముస్లిం స్మశాన వాటికల స్థితిగతులపై ప్రత్యేక సర్వే నిర్వహించి, అవసరమైన చోట్ల ప్రహరీ గోడలు, గేట్లు, లైటింగ్, నీటి సౌకర్యం వంటి మౌలిక వసతులు కల్పించాలని కోరింది.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో మైనార్టీల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను కాలపరిమితితో అమలు చేయాలని ఆవాజ్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, బడ్జెట్ కేటాయింపులు మరియు స్పష్టమైన ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా అమలులోకి రావాలని పేర్కొంది.

# వరంగల్, సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని వరంగల్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు.

**ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ చైర్‌పర్సన్ గద్వాల్ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.**

**మన మీ వార్త సెప్టెంబర్ 17 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఖిలా వరంగల్‌లోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు ముఖ్య అతిథి నివాళులర్పించారు.

అనంతరం ఐడీఓసీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ చైర్‌పర్సన్ గద్వాల్ విజయలక్ష్మి హాజరయ్యారు. వారికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ,డీసీపీ అంకిత్ కుమార్ లు పూల బొకే అందించి స్వాగతం పలికారు. అనంతరం విశ్వ కర్మ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాల సమర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు.

ముందుగా వందేమాతరం జాతీయ గేయం ఆలాపన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

అనంతరం జాతీయ గీతం, రాష్ట్ర గీతం ఆలపించారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్లానింగ్ బోర్డ్ వైస్ ఛైర్పర్సన్ గద్వాల్ విజయలక్ష్మి పోలీసు గౌరవ వందన



స్వీకరించారు. అనంతరం ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథి ప్రసంగించారు. ప్రజా పాలనలో పారదర్శకత, ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనంతరం జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు రిటైర్డ్ ఐపీఎస్ గారు, మేర కార్పొరేషన్ చైర్మెన్ వెంకట్రాజం ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ లు గణేష్, కిషోర్ కుమార్, డిఆర్వో విజయ లక్ష్మి, ఆర్డీవో సుమ, సంబంధిత మండల



తహసీల్దార్లు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# స్వచ్ఛతే సేవ -- సమష్టి భాగస్వామ్యంతో స్వచ్ఛ వరంగల్ నిర్మిద్దాం

**– జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న**

**మన మీ వార్తా సెప్టెంబర్ 17 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

స్వచ్ఛతా హి సేవా--2026లో భాగంగా అలంకార్ జంక్షన్ వద్ద ప్రత్యేక కార్యక్రమం

కాలువలో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాల తొలగింపు

నేటి నుండి అక్టోబర్ 17 వరకు విస్తృత కార్యక్రమాలు

స్వచ్ఛతే సేవ.. సమష్టి భాగస్వామ్యంతో స్వచ్ఛ వరంగల్ నిర్మిద్దామని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న పిలుపునిచ్చారు. స్వచ్ఛతా హి సేవా--2026లో భాగంగా జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో గురువారం అలంకార్ జంక్షన్ వద్ద గల కాలువలో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను తొలగించే ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని కమిషనర్ టీ. వెంకన్న ప్రారంభించారు. సిబ్బందితో కలిసి పనులను పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రమైన నగరం ప్రజల సమష్టి బాధ్యతతోనే సాధ్యమవుతుందని తెలిపారు. "స్వచ్ఛత మే సహభాగ్ -- స్వచ్ఛ భారత్, వికసిత్ భారత్" సందేశంతో ప్రజల్లో బాధ్యతను పెంపొందించడమే కార్యక్రమం లక్ష్యమన్నారు.

అలంకార్ జంక్షన్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కాలువ వద్ద, రోడ్డు కిరువైపులా పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు పరిసరాలను శుభ్రం చేశారు. పారిశుద్ధ్యం, ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణపై స్థానికులకు అవగాహన కల్పించారు.

"మన నగరం -- మన బాధ్యత, మన పరిసరాలు -- మన బాధ్యత" అనే స్ఫూర్తితో ప్రజలు స్వచ్ఛత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని వరంగల్‌ను పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన నగరంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కమిషనర్ కోరారు.

నేటి (సెప్టెంబర్ 17) నుంచి అక్టోబర్ 17 వరకు నెలరోజులపాటు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందిస్తూ, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేయకుండా సహకరించాలని కోరారు. అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని




ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు "ఏక్ పెడ్ మా కే నామ్"లో భాగంగా మొక్కల పెంపకం చేపట్టనున్నట్లు కమిషనర్ తెలిపారు.

కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, శానిటరీ సూపర్వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## 11 రూపాయిల ఐవీసెట్ 235

**ముంబై :** రూ. 11 విలువైన ఐవీ సెట్‌ను రూ. 325కి విక్రయిస్తూ దాదాపు 2,800 శాతానికి పైగా లాభం దండుకోవడం.. రూ. 6.75ల సిరంజిలను రూ. 57.20కి విక్రయిస్తూ 747 శాతం మార్జిన్ వేయడం.. రూ. 40 విలువైన నెబ్యులైజర్ మాస్క్‌ను ఏకంగా రూ. 715కి విక్రయించడం.. ఇవన్నీ మహారాష్ట్ర ఫుడ్ అండ్ డ్రగ్స్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలోని 'ప్రైస్ మోనిటరింగ్ రీసోర్స్ యూనిట్' (నిర్వహించిన మార్కెట్ సర్వేలో వెలుగుచూసినగ్భ్రాంతికర విషయాలు. ఆసుపత్రుల్లో చేరిన రోగుల నుంచి వైద్య పరికరాలు, కన్స్యూమబుల్స్ పేరిట ఏ స్థాయిలో లాభార్జన జరుగుతుందో ఈ నివేదిక స్పష్టం చేసింది.: హర్యానాకు చెందిన మెడిప్లస్ సంస్థ తయారు చేసిన 'మెడిఫ్యూజన్ ఐవీ సెట్' కొనుగోలు ధర రూ. 11.05 కాగా, దానికి ఓఖీఖ రూ. 325గా ముద్రించి ఏకంగా 2,841 శాతం మార్జిన్ దండుకుంటున్నారు లైఫ్‌లాంగ్ మెడిటెక్ సంస్థ తయారు చేసిన 10 ఎశ్రీ సిరంజీ కొనుగోలు ధర రూ. 6.75 కాగా, దాన్ని రోగులకు రూ. 57.20కి విక్రయిస్తున్నారు.కెన్యులా, మాస్క్‌లు: రూ. 22.50 విలువైన ఐవీ కెన్యులాను రూ. 424కి, అలాగే రూ. 45 విలువైన నెబ్యులైజర్ మాస్క్ కిట్‌ను రూ. 652కి విక్రయిస్తున్నారు.ఇతర పరికరాలు: విన్‌జో హెల్త్‌కేర్, రోమ్‌సన్, రిబ్బెల్ వంటి సంస్థలు తయారు చేసే కథేటర్లు, నీడిల్స్ కొనుగోలు ధర కంటే 10 నుంచి 19 రెట్లు ఎక్కువ ధరకు అమ్ముడుపోతున్నాయి.ఈ అడ్డగోలు దోపిడీని మహారాష్ట్ర ఎఫ్‌డీఏ కమిషనర్ తుకారామ్ ముండే తీవ్రంగా ఖండించారు. తయారీదారులు తమ ఉత్పత్తి, రవాణా, మార్కెటింగ్ ఖర్చులు, లాభాలను కలిపిన తర్వాతే ప్రాథమిక కొనుగోలు ధర నిర్ణయమవుతుందని, దానిపై మళ్ల ఇన్ని రెట్లు ధరలు పెంచడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు.ఆసుపత్రి అత్యవసర చికిత్సలో ఉండే రోగులకు ఈ పరికరాల ధరలపై బేరమాడే అవకాశం ఉండదని, అందుకే డ్రగ్స్ ఆర్డర్ (ఆఖఆ) 2013 పరిధిలోకి ఈ మెడికల్ పరికరాలను తీసుకొచ్చి ధరలపై పరిమితి విధించాలని కోరుతూ కేంద్ర విలేఖర రసాయనాలు, ఫార్మాస్యూటికల్స్ శాఖ కార్యదర్శికి ఆయన లేఖ రాశారు. విధానపరమైన చర్యలు తీసుకోవడం ద్వారానే ప్రజలపై పడుతున్న ఈ తీవ్రమైన ఆర్థిక భారాన్ని తగ్గించవచ్చని స్పష్టం చేశారు.

## ప్రజాపాలన దినోత్సవంలో జెండా ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**మన మీ వార్త సెప్టెంబర్ 17 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

వరంగల్, సెప్టెంబర్ 17: తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17న వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని జాతీయ జెండాను





ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసు గౌరవ వందన స్వీకారం అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, ప్రజాపాలన దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్ , అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, డియార్వో విజయలక్ష్మి కలెక్టరేట్ అధికారుకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం - 2026 ను పురస్కరించుకొని హన్మకొండ లో

**మన మీ వార్త సెప్టెంబర్ 17 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయం లో వైస్ చైర్మెన్/ హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి జెండా ను ఎగురవేసిన చైర్ పర్సన్ శ్రీమతి గుండు సుధారాణి... ఈ కార్యక్రమంలో సి పి ఓ అజిత్ రెడ్డి ఈ ఈ భీమ్ రావు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బల్దియాలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు





**మన మీ వార్త సెప్టెంబర్ 17 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి, హన్మకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే ప్రజాపాలన లక్ష్యమని అన్నారు. ప్రజల సంక్షేమం, నగర అభివృద్ధి కోసం ప్రతి అధికారి, సిబ్బంది అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మరింత చేరువైన సేవలు అందించాలని సూచించారు. ప్రజల విశ్వాసమే పాలనకు బలం అని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రత్యేక అధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టీ. వెంకన్న, అదనపు కమిషనర్ ఇసంపల్లి జోనా, సూపరిండెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్, ముఖ్య ఆరోగ్యాధికారి డా.రాజారెడ్డి ముఖ్య ఉద్యానవన అధికారి లక్ష్మారెడ్డి ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ జనార్ధన్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, అకౌంట్స్ అధికారి శివ లింగం, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, సమ్మయ్య, సెక్రటరీ అనిల్ బాబు అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ స్థాయిలో భారత ప్రధానికి గుర్తింపు

**– బీజేవైఎం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్**

**సెప్టెంబర్ 17 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి**

దేశంగర్వించదగ్గ నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ అని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఎ దులపల్లిఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గురువారం వెల్దుర్తి మండలం ఎద్దులపల్లి గ్రామంలో ప్రధాని జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సేవ సంకల్ప్ అభియాన్ లో భాగంగా



మెడిసిటీ ఆస్పత్రి సహకారంతో గ్రామంలోఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మోదీ జన్మదినం సందర్భంగా నెల రోజులపాటు సేవ కార్యక్రమాలుచేస్తున్నామని భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించామని ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నట్లు తెలిపారు.ఈ అవకాశం కల్పించిన మెడిసిటీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు అలాగే వైద్య శిబిరానికి సహకరించిన పాలకవర్గానికి గ్రామ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు నవీన్ నాయకులు శ్రవణ్ గ్రామ పెద్దలు భూములు ఇంద్రా రెడ్డి గణేష్ నవీన్ బన్నీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రగతి నివేదిక ను సందేశం ద్వారా తెలియజేసిన మంత్రి





మన మీ వార్త సెప్టెంబర్ 17 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

సెప్టెంబర్ 17, తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథి గా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయగీతం తో పాటు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు.
ప్రజా పాలన దినోత్సవం వేడుకలకు హాజరైన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి పోలీసులు గౌరవ వందనం సమర్పించారు.
అనంతరం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం, రాష్ట్ర, జిల్లా ప్రగతి సంబంధిత వివరాలను తెలియజేస్తూ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సందేశమిచ్చారు.
ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు, కుడా ఛైర్ పర్సన్ గుండు సుధారాణి, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ రవి, కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, డీఆర్వో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రెండవసారి జిల్లా అధ్యక్షులుగా పాలకుర్తి శ్రీకాంత్

**– జనరల్ సెక్రెటరీగా మేడిపల్లి వేణు**

:సెప్టెంబర్17:( మన మీవార్త తుంగతుర్తి ప్రతినిధి )



తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా కార్యవర్గ కమిటీ ఎన్నిక గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామానికి చెందిన సాంస్కృతిక సారధి గాయకుడు పాలకుర్తి శ్రీకాంత్ ను జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డారు. జనరల్ సెక్రటరీగా మేడిపల్లి వేణు ఎన్నుకున్నారు ఈ



సందర్భంగా అధ్యక్షుడు పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లాలోని సాంస్కృతిక సారధి కళాకారుల సమస్యల పరిష్కారం కోసం సంఘం కృషి చేస్తుందని, రాష్ట్రస్థాయిలో హక్కుల సాధన కోసం మా జిల్లా కమిటీ ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతుందని, కళాకారుల కష్టసుఖాల్లో తోడుగా నిలిచి, వారికి అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేడిపల్లి వేణు, గౌరవ అధ్యక్షులుగా వెన్నెల నాగరాజు, ఉపాధ్యక్షులు ఈర్ల సైదులు, కోశాధికారి పాక ఉపేందర్. సహాయ కార్యదర్శి నెమ్మాది స్రవంతి, ప్రచార కార్యదర్శి పోతరాజు శిరీష,గౌరవ సలహాదారులు, కుందమల్ల నాగలక్ష్మి, టీం లీడర్స్, గంట బిక్షపతి, గౌరవ సభ్యులు గడ్డం ఉదయ్, మాగి శంకర్, పల్లెల రాము, పల్లెల లక్ష్మణ్, చల్లా లక్ష్మి, మద్దిరాల మంజుల,ములకలపల్లి మల్లమ్మ, సిరిపంగి రాధ, తదితరులు పాల్గొన్నారు.

## శివాజినగర్ లో వ్యక్తి దారుణహత్య

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 17, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



నిజామాబాద్ నగరంలోని శివాజినగర్ లో దారుణం జరిగింది. పట్టపగలు గుర్తు తెలియని వ్యక్తులు ఓ వ్యక్తిని దారుణ హత్య చేశారు. ఈ సంఘటన గురువారం మధ్యాహ్నం జరిగింది. స్థానికంగా ఉన్న గిరిరాజ్ అపార్ట్ మెంట్ వద్ద ఉన్న పానీపూరి బండి వద్ద ఉన్న వ్యక్తిపై కారులో వచ్చిన ముగ్గురు కొబ్బరిబొండలు నరికే కత్తితో దాడి చేసి హతమార్చారు. ప్రజలందరూ చూస్తుండగానే జరిగిన ఈ హత్య కలకలం రేపింది. హతుడెవరు, హంతకులు ఎవరనేది తెలియాల్సి ఉంది.
స్థానిక 2వ టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.
స్థానికంగా సీసీటీవీ పుటేజిలను పరిశీలించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.
నగరంలో పట్టపగలు జరిగిన హత్యతో జనాలు ఉలిక్కిపడ్డారు.

## వరంగల్ జిల్లా.ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే విమోచన దినోత్సవాన్ని విస్మరించిన కాంగ్రెస్, బీఆర్ఎస్:-

**– బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.**

మన మీ వార్త సెప్టెంబర్ 17 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

కొన్ని రాజకీయ పార్టీలు కేవలం కొన్ని వర్గాల ఓట్ల కోసమే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుండా చారిత్రక ద్రోహానికి ఒడిగడుతున్నాయని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. -గురువారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా బీజేపీ కార్యాలయంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించారు. గంట రవికుమార్ మాట్లాడుతూ నాటి నిజాం సర్కార్ సాగించిన నిరంకుశ పాలన, ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్ల మూకలు సృష్టించిన అరాచకాలను గుర్తుచేశారు. పరకాల, బైరాన్‌పల్లి వంటి ప్రాంతాలలో జరిగిన నరమేధాన్ని వివరిస్తూ, నిర్మల్ లో వెయ్యి మందిని మర్రిచెట్టుకు ఉరితీసి బలిగొన్న ఉదంతాన్ని కళ్లకుడుగట్టేలా వివరించారు. ఆనాటి అమరుల త్యాగాల పునాదులపైనే నేడు తెలంగాణ స్వేచ్ఛా వాయువులు పీలుస్తోందని కొనియాడారు.
-కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కేవలం తమ ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే విమోచన దినోత్సవ ప్రాముఖ్యతను తగ్గించి, ప్రజలను పక్కదారి పట్టిస్తున్నాయని విమర్శించారు.
-రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం



ఏర్పడటం ఖాయమని, అధికారంలోకి రాగానే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా, అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.
-రజాకార్ల అరాచకాలకు ఎదురొడ్డి ప్రాణాలర్పించిన బైరాన్‌పల్లి, పరకాల వీరుల పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ చాటాలని, రాబోయే తరాలకు ఈ చరిత్రను అందించడమే అమరులకు ఇచ్చే నిజమైన నివాళి అని తెలియజేశారు.
బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్,జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కనుకుంట్ల రంజిత్ కుమార్, బైరి శ్యాంసుందర్, జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు బోడ విజయ్, కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతి కుమార్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మదాసు రాజు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దండు కిషన్, బిజెపి నాయకులు మెంతుల యాదగిరి, మహమ్మద్ రఫీ, బోడకుంట శివశంకర్,



ముద్దసాని కృష్ణ, గోదాసి అశ్విన్ కుమార్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి మహోత్సవాల్లో పాల్గొన్న మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్ రెడ్డి, కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

పటాన్ చేరు సెప్టెంబర్ 17 మీ వార్త ప్రతినిధి :

బీహెచ్ఈఎల్ టౌన్షిప్‌లోని విశ్వకర్మ దేవాలయం ప్రాంగణంలో విశ్వకర్మ జయంతి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రొటెం చైర్మన్ శ్రీ భూపాల్ రెడ్డి గారు, భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ వి. సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొని విశ్వకర్మ మహర్షికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విశ్వకర్మ మహర్షి సృష్టికర్తగా, శిల్పకళ, వాస్తుశాస్త్రం, యంత్రాంగాల సృష్టికి ప్రతీకగా భావించబడతారని తెలిపారు. ప్రతి సంవత్సరం భాద్రపద మాసంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా శిల్పులు, వృత్తిదారులు, కర్మచారులు, కార్మిక వర్గం ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా ఉందని పేర్కొన్నారు.అనంతరం ఓల్డ్ యం ఐ జి కాలనీలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందించారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఫ్రెండ్స్ యూత్



అసోసియేషన్ సభ్యులు రాకేష్, టింకు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా కాళ్లకల్ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

మనోహరాబాద్ సెప్టెంబర్ 17 మన మీ వార్త ప్రతినిధి.

భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని బిజెపి మండల శాఖ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,సేవా సంకల్ప అభియాన్ కన్వీనర్ కొల్తూరి నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాళ్లకల్ గ్రామంలోని ప్రసిద్ధ బంగారమ్మ ఆలయంలో బుధవారం ఉదయం ప్రత్యేక పూజలు, కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతు దేశ సేవకే తన జీవితాన్ని అంకితం చేసి దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తున్న నాయకుడు నరేంద్ర మోడీ ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కాళ్లకల్ బంగారమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు.
సుపరిపాలన సంక్షేమం మోడీ నాయకత్వం భారతదేశం



ఆర్థికంగా, సాంకేతికంగా ముందుకు దూసుకుపోతోందని,పేదల సంక్షేమానికి ఆయన అమలు చేస్తున్న పథకాలు ప్రతి ఇంటా వెలుగులు నింపుతున్నాయని కొనియాడారు.
సేవా కార్యక్రమాలు ప్రధాని పుట్టినరోజును పురస్కరించుకుని స్వచ్ఛతా కార్యక్రమాలు, మొక్కలు నాటడం మరియు పేదలకు పండ్లు పంపిణీ వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను మండలంలో



చేపడుతున్నట్లు చెప్పారు.
ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు కమ్మరి నరేందర్ చారి, ఎల్ ప్రభాకర్ గౌడ్,కూచారం ఉప సర్పంచ్ మజ్జతి ఆంజనేయులు,నర్సింలు ముదిరాజ్, ఎర్ర కృష్ణ, నారం రాజు, ఆనంద్ యాదవ్, రమేష్,రచ్చ శ్రీకాంత్, నరేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను జియో ట్యాగింగ్ తప్పనిసరి: సీపీ సాయిచైతన్య

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 17, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో ఉన్న అన్ని గణేష్ మండపాలకు జియో ట్యాగింగ్ తప్పనిసరి అని సీపీ సాయిచైతన్య పేర్కొన్నారు. ఈ మేరకు నగరంలోని పలు మండపాలను ఆయన సందర్శించారు.

**పటిష్టమైన భద్రత..**

నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో గణేష్ మండపాలలో పోలీసుల నిఘా వ్యవస్థ పటిష్టంగా కొనసాగుతుందని సీపీ అన్నారు. నాలుగు రోజుల క్రితం ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాలతో పాటు వాటి పరిసరా ప్రాంతాల్లోను ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు కార్యచరణ ప్రణాళికతో వెళ్తున్నామన్నారు. నిజామాబాద్ కమిషనరేట్? పరిధిలో మొత్తం 5,681 గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో నిజామాబాద్ డివిజన్ పరిధిలో 2,545 విగ్రహాలు, ఆర్మూర్ డివిజన్ పరిధిలో 1,959 విగ్రహాలు, బోధన్ డివిజన్ పరిధిలో 1,177 విగ్రహాలు ఏర్పాటు చేశారన్నారు.

**ఆన్‌లైన్ ద్వారా గణేష్ మండపాల రిజిస్ట్రేషన్**

ఫ్రెండ్లీ పోలీసింగ్ లో భాగంగా ప్రజలకు మరింత మెరుగైన సేవలందించే దిశగా విగ్రహాల ఏర్పాటుకు అవసరమైన పోలీస్ అనుమతులకై గణేష్ నవరాత్రి నిర్వాహకులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని సీపీ సూచించారు. పోలీసులు గణేష్ మండపాలకు కల్పించడంలో భాగంగా ప్రతి పోలీస్



స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రతి గణేష్ విగ్రహాన్ని జియో ట్యాగింగ్‌కు అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. ఇందుకోసం పోలీస్ స్టేషన్ పరిధిలో సెక్టార్లవారీగా పెట్రోలింగ్ నిర్వహించే బ్లూకోర్ట్స్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512





# సుస్థిర పాలనతో ముందుకెళ్తున్నాం: ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 17, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

రాష్ట్రంలో సుస్థిర పాలనతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తోందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్? రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని కలెక్టరేట్? ఆవరణలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు.

**స్వేచ్ఛావాయువు పీల్చుకున్న రోజు..**

తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగా అప్పటి వరకు పల్లెలలో నెలకొన్న వెట్టి చాకిరీ, భావ వ్యక్తీకరణపై ఆంక్షలు, మాతృ భాష అణిచివేత, మతపరమైన నిరంకుశ ధోరణులు పోయి 17 సెప్టెంబర్ 1948న హైదరాబాద్ సంస్థానం రాచరిక వ్యవస్థ నుండి ప్రజాస్వామ్య వ్యవస్థలోకి వచ్చిందన్నారు. నేడు అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షిస్తూ పరిశ్రమలకు స్వర్గధామంగా పేరొందిందన్నారు. జిల్లాలో రైతు భరోసా, మహాలక్ష్మి, గృహ జ్యోతి, చేయూత పథకం, రైతు ఋణ మాఫీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం సజావుగా జరుగుతున్నందుకు ఆనందం వ్యక్తం చేస్తున్నామన్నారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో నిజామాబాద్



జిల్లా ముందంజలో పయనిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు.

**రైతు భరోసా..**

రైతు భరోసా పథకం ద్వారా వానాకాలం 2026 సీజనుకు గాను జిల్లాలో 2,75,000 మంది రైతులకు ఇప్పటి వరకు రూ.316 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేశామన్నారు. జిల్లాలో ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 75,728 కొత్త ఆహార భద్రత కార్డులు మంజూరు చేశామని తెలిపారు. మొత్తం 4 ,77,780 ఆహార భద్రత కార్డుల ద్వారా 16,9,447 మంది ప్రజలు లబ్ది పొందుతున్నారు. జిల్లాలో 2026-27 ఖరీఫ్ సీజన్‌కు గాను, 736 కొనుగోలు కేంద్రాల ద్వారా 6,50,000వేల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు అంచనా వేశామన్నారు. అక్టోబర్ 1 నుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామన్నారు.

**ఇందిరమ్మ ఇండ్ల పథకం**

జిల్లాలో మొదటి దశ కింద 17,151 ఇళ్లు మంజూరు చేశామన్నారు. అందులో 10,071 పూర్తయ్యాయన్నారు. మిగిలిన 7,800 ఇళ్లు పురోగతిలో ఉన్నాయన్నారు. రెండోదశలో ప్రతి నియోజకవర్గానికి 2 వేల ఇళ్లు కేటాయించామని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 10 కోట్ల 38 లక్షల మంది మహిళా ప్రయాణీకులు ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకున్నారని సుదర్శన్? రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్? భుజంగరావు, సీపీ సాయిచైతన్య తదితరులు పాల్గొన్నారు.

## నవ భారత నిర్మాత ప్రధాని నరేంద్ర మోదీ

(మన మీ వార్త న్యూస్): సెప్టెంబర్ 17, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



నవభారత నిర్మాత, దేశ ప్రగతి దార్శనికులు ప్రధాని నరేంద్ర మోదీ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ప్రధాని మోదీ పుట్టినరోజును పురస్కరించుకొని నగరంలోని గంగస్థాన్‌లో గల స్నేహ సొసైటీలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**12ఏళ్లుగా పీఎంగా సేవలు..**

ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 13ఏళ్లుగా సీఎంగా, 12 ఏళ్ల ప్రధానిగా సేవలందిస్తూ దేశాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తున్నారన్నారు. ప్రపంచంలోనే దేశాన్ని విశ్వ గురువుగా నిలబెడుతున్నారని కొనియాడారు. అన్నివర్గాల ప్రజలకు సమ న్యాయం చేస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రతి ఒక్కరూ 'ఆశీర్వాద దీపం' కూడా వెలిగించారన్నారు. సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానం ఉందని, ప్రధాని మోదీ పుట్టిన రోజుతో పాటు తెలంగాణ విమోచన దినం, విశ్వ కర్మ జయంతి కూడా ఉందని గుర్తుచేశారు. నిజాం రాచరిక పాలన నుంచి విముక్తి పొందిన రోజన్నారు. ప్రధాని పుట్టిన రోజును పురస్కరించుకొని స్నేహ సొసైటీ లోని విద్యార్థులతో కలిసి వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అంతకుముందు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, నాయకులు మారావార్ కృష్ణ, బాబీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలలో ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు

- ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన భాజపా నాయకులు

చిట్యాల సెప్టెంబర్ 17 (మీవార్త)

చిట్యాల: మండల కేంద్రంలోని భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ 76వ జన్మదిన వేడుకలు బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్ ఆధ్వర్యంలో చిట్యాల చౌరస్తాలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి టపాకాయలు కాల్చి . అనంతరం చిట్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు



ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న భాజపా నాయకులు



పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న సేవలను కొనియాడారు నరేంద్ర మోడీ లక్ష్యం భారతదేశాన్ని ప్రపంచ దేశంలోనే 2047 కల్లా నెంబర్ వన్ స్థానంలో ఉంచాలని ఆయన ఆకాక్షతో ఆయనకు ఆ భగవంతుడి దీవెనలు ఎల్లవేళలా అందించాలని ఆయన ఆయురారోగ్యాలు, సుదీర్ఘమైన ప్రజాసేవా జీవితం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాగాని శ్రీనివాస్ , సీనియర్ జిల్లా నాయకులు తీగల జగ్గయ్య గారు, గుండా సురేష్ గారు, మండల ఉపాధ్యక్షులు నల్ల శ్రీనివాస్ రెడ్డి, చిన్నమనేని సంపత్,మండల సీనియర్ నాయకులు గజనల రవీందర్, అశోక్ చారి, రాయిని శ్రీనివాస్ ,కదం రాజు, ఉమ్మనేని రాజేష్ ,సీనియర్ నాయకులు రాంరెడ్డి, వల్లాల ప్రవీణ్ , కల్వచర్ల కిషోర్ , చింతల రాజేందర్, కింసారపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మందుల సామెల్

: సెప్టెంబర్:17:( మన మీవార్త తుంగతుర్తి ప్రతినిధి)



సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తిరుమలగిరి యందు నూతన్ కల్(13) మద్దిరాల(17) తుంగతుర్తి(20) జాజిరెడ్డిగూడెం(26)నాగారం(18) తిరుమలగిరి(24) అడ్డగూడూర్ (17)మోత్కూర్(07) శాలిగౌరారం(18) మండలాలకు చెందిన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా విచ్చేసి 55,31,000 రూపాయల చెక్కులు లబ్ధిదారుల పంపిణి చేసిన, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు.

# ఘనంగా పెరియార్ జయంతి వేడుకలు

చిట్యాల సెప్టెంబర్ 17 (మీవార్త)

చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు అధ్యక్షతన పేరియర్ రామస్వామి నాయకర్ జయంతి వేడుకలు ఘనంగా చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డు గ్రహీత ఏవైఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దబ్బేట అనిల్ లు విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు

అనంతరం అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డు గ్రహీత ఏ వైఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య లుమాట్లాడుతూ ఆనాటి కాలంలో అంటరానితనం, అస్పృశ్యతా మూఢనమ్మకాలు కులాలు మతాలు అవమానాలు ఎక్కువగా ఉండేదని, తక్కువ కులాల మీద బ్రహ్మనులు పెత్తనం చెలాయిస్తూ అణగారిన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి



చేసేవారన్నారు. మనువాద భావజాలంతో బ్రాహ్మణులు అగ్రకులస్తులు పెత్తనంతో అనేక అవమానాలకు గురి చేశారని తెలిపారు. ఆ రోజుల్లో ఈ సమాజం బ్రాహ్మణుడికి ఇచ్చే గౌరవం ఎంత ధనికుడైన హరిజనుడికి ఇవ్వలేదని తెలిపారు కుళ్లిపోయిన ఆనాటి సమాజంలో బ్రహ్మనిజంపై పెత్తందారీ వ్యవస్థపై కుల వ్యవస్థ పై అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త పెరియార్ రామస్వామి అన్నారు. ఆయన నీతి నిజాయితీగా ఉంటూ కుల నిర్మూలన కొరకు ఎంత కృషి చేశాడన్నారు ఆయన పేరే ఒక అగ్ని కణం చాందసవాదులు గుండెల్లో చిచ్చరపిడుగు 1902లో కుల నిర్మూలన సామాజిక సమానత్వం కోసం వివిధ కులాల వారిని మతాల వారిని ఆహ్వానించి చాపకూడు కార్యక్రమము నిర్వహించారన్నారు. తానుసామాన్యుని పీక్క తింటున్న బ్రహ్మనత్వంపై తీర్పుగుబాటు చేశాడని తెలిపారు. పెరియార్ రామస్వామి నాయకర్ సమాజం కోసం అనగారిన వర్గాల కోసం చేసిన సేవలు మరువలేనివని నేటి తరం వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు గురుకుంట్ల కిరణ్ గడ్డం సదానందం కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య నాయకులు కోర్రి సాంబశివుడు మట్టికే శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

- జాతీయ జెండాను ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనిల్

చిట్యాల సెప్టెంబర్ 17 (మీవార్త)

చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ జాతీయ జెండా ఎగరవేశారు...అనంతరం ఆయన మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, మన తెలంగాణకు రాలేదు.ఎందుకంటే అప్పుడు మనం నిజాం పాలనలో ఉన్నాం. హైదరాబాద్ సంస్థానాన్ని భారత్ లో కలపడానికి నిజాం ఒప్పుకోలేదు. రజాకార్లు గ్రామాల్లో ప్రజలను చాలా ఇబ్బంది పెట్టేవారు.అప్పుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో పేరుతో 1948 సెప్టెంబర్ 13 నుండి 17 వరకు సైన్యాన్ని పంపారు. కేవలం 5 రోజుల్లో నిజాం



లొంగిపోయాడు.1948 సెప్టెంబర్ 17 న హైదరాబాద్ సంస్థానం భారత్ లో కలిసింది. అదే రోజున మనకు నిజమైన విమోచనం / స్వాతంత్ర్యం వచ్చిందని అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజును రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం గా జరుపుకుంటుదని అన్నారు తెలంగాణ ప్రజలు నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందిన చారిత్రాత్మక రోజు స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్య విలువల కోసం పోరాడిన అమర వీరుల త్యాగాలను ఎప్పటికీ మరువరాదని పేర్కొన్నారు..

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ పింగిలి జ్యోతి. జిల్లా స్పోక్స్ పర్సన్ దొడ్డి కిష్టయ్య. కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్. టౌన్ అధ్యక్షులు గంగాధర రవీందర్ .మాజీ సర్పంచ్ లు చిలుకల రాయకోమురు. కొక్కుల సదానందం .మాజీ ఎంపీటీసీలు గుర్రపు సునీత తిరుపతి. కట్కూరి పద్మ నరేందర్ .జూకల్ గ్రామ శాఖ అధ్యక్షులు రేగూరి సమ్మిరెడ్డి. సీనియర్ నాయకులు గడ్డం కొమురయ్య .అరెపెల్లి నర్సింహా రాములు .బొంపెల్లి కిషన్. శనిగరపు మొగిలి .కొక్కుల రమేష్ .కోర్రి సాంబశివుడు. కొర్రి మైసయ్య .సరిగొమ్ముల సదయ్య. యూత్ కాంగ్రెస్ నాయకులు గుండా దినేష్. తీగల నాగరాజు .కంచర్ల రాంబాబు .కట్కూరి సుమన్. బలుగు నీలేష్ .తదితరులు పాల్గొన్నారు....

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



: సెప్టెంబర్:17:( మన మీవార్త తుంగతుర్తి ప్రతినిధి)

బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారకరామారావు పిలుపు మేరకు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా. గాదరి కిషోర్ కుమార్ ఆదేశాలనుసారం... మాజీ సీఎం కేసీఆర్ గిరిజన రిజర్వేషన్లు 6% నుండి 10% కి పెంచి ఈ నెల 17వ తేదీ నాటికి 4 సంవత్సరాలు గడిచిన సందర్భంగా..తిరుమలగిరి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుమలగిరి మండల కేంద్రంలో తెలంగాణ జాతిపిత కేసీఆర్ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయటం జరిగింది. ఈ సందర్భంగా గిరిజనులు వారి సాంప్రదాయ నృత్యాలు చేస్తూ కేసీఆర్ గారి మీద ఉన్న ప్రేమను తెలిపారు .సంకేపల్లి రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన రిజర్వేషన్లను ఆరు శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల గిరిజన యువతకు విద్యా, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో మరిన్ని అవకాశాలకు మార్గం చూపింది. అదేవిధంగా మా తండాలో మా రాజ్యం అనే గిరిజనుల చిరకాల ఆకాంక్షను సాకారం చేస్తూ 3146 తండాలను, గుడాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం ద్వారా గిరిజనులకు స్వయంపాలలో పాలనలో భాగస్వామ్యం కల్పించారు.

ఈ నిర్ణయం వల్ల గిరిజనులు సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు నెంబర్లుగా ఇతర ప్రజాప్రతినిధులుగా రాజకీయ రంగంలోకి వచ్చినారు. గిరిజనుల కోసం నిర్ణయాలు తీసుకున్న నాయకుడు కేసీఆర్, తండాలకు స్వయంపాలన అందించిన నాయకుడు కేసీఆర్,గిరిజనుల ఆత్మగౌరవానికి అండగా నిలిచిన నాయకుడు,గిరిజన గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు కేసీఆర్, అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ధూపటి అంజలి రవీందర్ , ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు యాకుబ్ నాయక్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు మోడెపు సురేందర్,మున్సిపల్ కౌన్సిలర్లు, యాకుబ్ నాయక్, పత్తే పురం త్రిశూల్, కందుకూరి బాబు మోహన్ బాబు,, బత్తుల శ్రీధర్ కో ఆప్షన్ సభ్యులు,వివిధ తండాల సర్పంచులు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,వివిధ తండాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# శంకుస్థాపన చేసి నిర్లక్ష్యం చేయడం సరైనది కాదు

**- ప్రజలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోని పాలకులు**

**- బిఆర్ ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్**

**చిట్యాల సెప్టెంబర్ 17 (మీవార్త)**

శంకుస్థాపనలు చేస్తున్నారు పనులు మర్చిపోతున్నారు ప్రజలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోలేని పాలకులు శ్మశానవాటిక రోడ్డు, రాంనగర్ సీసీ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని: బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీధర్ గౌడ్ అన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని శ్మశానవాటికకు వెళ్లే రోడ్డు పనులతో పాటు రాంనగర్‌లో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులు కూడా శంకుస్థాపనలకే పరిమితమయ్యాయని బీఆర్ఎస్ పార్టీ చిట్యాల టౌన్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీధర్ గౌడ్ విమర్శించారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, పనులు ప్రారంభించకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. చిట్యాల శ్మశానవాటికకు వెళ్లే రోడ్డు పనులకు గత సంవత్సరం డిసెంబర్‌లో సీఆర్ఆర్ నిధుల కింద రూ.70 లక్షలతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేసినప్పటికీ, ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదన్నారు. వర్షాకాలంలో రోడ్డు అధ్వానంగా మారడంతో గ్రామంలో ఎవరైనా మృతి చెందినప్పుడు అంతిమయాత్రను శ్మశానవాటికకు తీసుకెళ్లడం కూడా ఇబ్బందికరంగా మారిందన్నారు. నిత్యం వ్యవసాయ పనుల కోసం ఈ మార్గంలో రాకపోకలు సాగించే రైతులు కూడా తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు.



అదేవిధంగా రాంనగర్‌లో రూ.10 లక్షలతో చేపట్టాల్సిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణానికి 2025 మార్చి నెలలో శంకుస్థాపన చేసినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని బుర్ర శ్రీధర్ అన్నారు. శంకుస్థాపన చేసి ప్రజలకు హామీలు ఇవ్వడం కాకుండా, నిధులు మంజూరైన పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా రోడ్డు పనులను పెండింగ్‌లో ఉంచడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి చిట్యాల శ్మశానవాటిక రోడ్డు, రాంనగర్ అంతర్గత సీసీ రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పనులు ప్రారంభించకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి నిరసన కార్యక్రమాలు చేపడతామని బుర్ర శ్రీధర్ గౌడ్ హెచ్చరించారు.

# కొంపల్లిలో ఘనంగా డాక్టర్ ప్రీతీ రెడ్డి జన్మదిన వేడుకలు

**- కాశీ, అయోధ్య, తిరుపతి, ఉజ్జయిని నుంచి వచ్చిన వేద పండితుల ఆశీర్వచనాలు**

**మీ వార్త / కుబ్బులాపూర్ :**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కోడలు డాక్టర్ ప్రీతీ రెడ్డి జన్మదిన వేడుకలు కొంపల్లిలోని ఆమె నివాసంలో ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యులు, అభిమానులు, కళాశాల ఫ్యాకల్టీ, ఆసుపత్రి సిబ్బంది సమక్షంలో ఆధ్యాత్మిక వాతావరణంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాశీ విశ్వేశ్వరం, అయోధ్య శ్రీరామ మందిరం, తిరుపతి, ఉజ్జయిని తదితర పుణ్యక్షేత్రాల నుంచి వేద పండితులు ప్రత్యేకంగా హాజరై వేద మంత్రాల మధ్య డాక్టర్ ప్రీతీ రెడ్డిని ఆశీర్వదించారు. అర్చకులు, బ్రాహ్మణుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం ప్రత్యేక ఆనందాన్ని ఇచ్చిందని ఆమె తెలిపారు. పండితులు





ఇంటికి వచ్చి ఆశీర్వదించడంతో పాటు కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఇదిలా ఉండగా, జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు, కళాశాల ఫ్యాకల్టీ, ఆసుపత్రి సిబ్బంది ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో కొన్ని చించివేయడంపై ప్రీతీ రెడ్డి స్పందించారు. తన జన్మదిన వేడుకలు పార్టీ కార్యక్రమం కాదని ఆమె స్పష్టం చేశారు. పార్టీ కార్యక్రమమైతే ప్రోటోకాల్ ప్రకారం అందరి ఫొటోలు ఏర్పాటు చేసేవారమని తెలిపారు. అభిమానంతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల కంటే తనపై వారు చూపిస్తున్న ఆప్యాయతే ముఖ్యమని పేర్కొన్నారు. "ఫ్లెక్సీలు చించనివ్వండి.. నా మనోబలాన్ని మాత్రం చించలేరు" అంటూ ఆమె నవ్వుతూ మీడియాతో అన్నారు. ఫ్లెక్సీలు దెబ్బతిన్నా తనపై అభిమానులు చూపిన ప్రేమాభిమానాలను ఎవరూ చెరిపివేయలేరని ప్రీతీ రెడ్డి పేర్కొన్నారు.

# రామంతాపూర్‌లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్**

**- పటేల్ విగ్రహం నుంచి భారతమాత విగ్రహం వరకు భారీ ర్యాలీ**

**రామంతపూర్, సెప్టెంబర్ 17 ( హైదరాబాద్):**

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని రామంతాపూర్ మెయిన్ రోడ్డులోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. జాతీయ స్ఫూర్తి, దేశభక్తి, ఐక్యతను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పటేల్ విగ్రహం నుంచి రామంతాపూర్ మినీ ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న భారతమాత విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలతో, దేశభక్తి నినాదాలతో రామంతాపూర్ ప్రాంతం ఉత్సాహభరితంగా మారింది. ఈ సందర్భంగా ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన రోజని అన్నారు. దేశ సమైక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్







చూపిన దృఢ సంకల్పం, నాయకత్వం, దేశ సమగ్రత పట్ల ఆయన అంకితభావం ప్రతి భారతీయుడికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశ సమగ్రత, జాతీయ ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, ప్రజల హక్కుల కోసం పోరాడిన అమరవీరులు, ఉద్యమకారుల త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు బుర్ర రాజేశ్వర్, రేవు నరసింహ కురుమ, తాళ్ల బాలకృష్ణ గౌడ్, కొంపల్లి ఉపేందర్, తిండేరు హనుమంతరావు, ఇటుకల వెంకటేష్, నందకిషోర్ యాదవ్, చంద్రమౌళి, సంకురి కుమారస్వామి, దర్శనాల సుధాకర్, పలుగుల అంజయ్య పటేల్, మాసి రెడ్డి ప్రభాకర్ రెడ్డి, సీహెచ్ రాములు, మహేశ్వర్ రెడ్డి, ఆది సత్యనారాయణ, ఉలిగొండ నారాయణ దాస్, గుండె బిక్షపతి, ఉపేందర్ యాదవ్, వెంకట్ రెడ్డి, బొడ్డుపల్లి ఆనంద్, వేముల తిరుపతయ్య, రామబ్రహ్మం, ఓగిరాల సిద్ధార్థ, పర్రి శ్రీనివాస్, వల్లపు టిల్లు యాదవ్, పబ్బాల రాము, పర్వతాలు, నాగేష్, లింగం, మురళి మోహన్, డాక్టర్ యాదగిరి, ముకేశ్ తదితరులు పాల్గొన్నారు. మహిళా నాయకురాళ్లు అంబటి భాగ్యలక్ష్మి, భోగాల అరుణ, సువర్ణ షిండే, కీర్తి, రమాదేవితో పాటు హబ్సిగూడ, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రూ.1.05 లక్షలకు వినాయకుడి లడ్డూ దక్కించుకున్న బన్నాల గీతా ప్రవీణ్

**బీరప్ప గడ్డ, సెప్టెంబర్ 17 ( మన మీ వార్త):**

బీరప్పగడ్డ డివిజన్ ధర్మపురి కాలనీలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లడ్డూ వేలం పాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేలం పాటలో చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొని రూ.1,05,000లకు వినాయకుడి పవిత్ర లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ, ధర్మపురి కాలనీ సాయిబాబా ఆలయంలో నవరాత్రులు పూజలందుకున్న పవిత్ర లడ్డూను పొందడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. గతంలో కార్పొరేటర్‌గా తన ప్రస్థానం సాయిబాబా ఆలయం నుంచే ప్రారంభమైందని తెలిపారు. ఎంతో ప్రతిష్ట కలిగిన సాయిబాబా ఆలయంలో పూజలందుకున్న వినాయకుడి లడ్డూను పొందడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. వేలం పాటలో దక్కించుకున్న లడ్డూను భక్తులందరికీ పంచాలని నిర్ణయించినట్లు తెలిపారు. అనంతరం పలు వినాయక మండపాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఉప్పల్ నియోజకవర్గంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయని అన్నారు. మండపాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక అలంకరణలు, విద్యుత్ దీపాలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. కాలనీలు, బస్తీల్లో ప్రజలు కుటుంబ సమేతంగా ఉత్సవాల్లో పాల్గొంటూ ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆనందంగా గడుపుతున్నారని చెప్పారు. నిత్య జీవితంలో బిజీగా ఉండే ప్రజలు ఈ ఉత్సవాల సందర్భంగా ఒకచోట చేరి ఆప్యాయతను పంచుకుంటున్నారని, వినాయక మండపాలు కుటుంబాల మధ్య స్నేహభావం, ఐక్యతను పెంపొందించేందుకు దోహదపడుతున్నాయని అన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ధర్మపురి కాలనీ కమిటీ సభ్యులు మధుకర్ రెడ్డి, మాణిక్ ప్రభు, ప్రవేశ్ సింగ్, భాస్కర్ రెడ్డి, ఎస్.వి. శర్మ, శ్రీనివాస్ రెడ్డితో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## విద్యార్థులకు యూనిఫాం పంపిణీ






**చిట్యాల, సెప్టెంబర్17 (మీవార్త)**

: మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ నందు 110 మంది విద్యార్థులకు గురువారం యూనిఫాం షూస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జయశ్రీ డీపీఎం చౌహాన్ మాట్లాడుతూ పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. సెర్ప్ ద్వారా ఈ యూనిఫాం అందించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ కు విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి ఏపీఎం కోటేశ్వరరావు పాఠశాల ఉపాధ్యాయులు బొమ్మ రాజమౌళి నీలిమారెడ్డి కల్పన విజయలక్ష్మి మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎండీ దర్గా కార్యదర్శి నిర్మల కోశాధికారి లత ఉమ సీసీ సాంబ శివుడు అకౌంటెంట్ సరస్వతి టైలర్లు సిఆర్పిలు సుమలత తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలి: మహమ్మద్ రఫీక్

**-- ఇందిరానగర్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మహమ్మద్ రఫీక్**

**రామంతాపూర్, సెప్టెంబర్ 17 ( మన మీ వార్త):**

రామంతాపూర్ డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్‌లో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ





కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్ హాజరై, తన చేతుల మీదుగా భోజనాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని, సేవాభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండటం అభినందనీయమని పేర్కొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు వినోద్ చారి, రవి గౌడ్, నదీమ్, సాయి, శరత్, సాయి తేజలను ఆయన అభినందించారు. సేవే లక్ష్యంగా, మానవత్వమే మార్గంగా యువత మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ గౌడ్, గంగపుత్ర భాస్కర్, కేబుల్ అశోక్, ఎం.డి. నయీమ్, చోటు బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్‌లో క్రీమాజ్జో కాఫీ షాప్ ప్రారంభం

**- ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్, సెప్టెంబర్ 17 ( మన మీ వార్త):**

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ భగాయత్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన క్రీమాజ్జో కాఫీ షాప్‌ను గురువారం ఘనంగా





ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కాఫీ షాప్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి కాఫీ షాప్ యజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. నూతనంగా ప్రారంభమైన కాఫీ షాప్ అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పూజల వేదవతి, పూజల పవన్, మోహన్, తుమ్మల దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓస మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించిన కూచాడి శ్రీహరి రావు

**లక్ష్మణ్ చందా, సెప్టెంబర్ 17(మన మీ వార్త)**

లక్ష్మణ్ చందా మండల కేంద్రానికి చెందిన ఓస మల్లేష్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరి రావు గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మల్లేష్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నరేష్ రెడ్డి మార్కెట్ కమిటీ అధ్యక్షులు భీమ్ రెడ్డి ఆత్మ కమిటీ అధ్యక్షులు రామిరెడ్డి సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి మాజీ జెడ్పిటిసి మేడి నారా గౌడ్ ఓస రాజేశ్వర్ పిఎసిఎస్ ఉపాధ్యక్షులు వెంకటరాజు వద్యాల్ ఉపసర్పంచ్ రవీందర్ బిట్లింగ్ రజనీకాంత్ సిరిపురం నాగేష్ మైనార్టీ మండల అధ్యక్షులు అజ్గర్ లక్కల శ్రీకాంత్ కప్పకంటి మోహన్ తునికి నారాయణ గంగాధర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల్‌లో ఘనంగా వందేమాతరం గేయాలాపన

**గణేష్ మండపాల వద్ద జాతీయ జెండాతో ఆరు చరణాల వందేమాతరం గేయాన్ని ఆలపించిన ఉత్సవ సమితి సభ్యులు**





**ఉప్పల్, సెప్టెంబర్ 17 ( మన మీ వార్త ):** హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉప్పల్‌లోని వివిధ కాలనీల్లో జాతీయ స్ఫూర్తిని చాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉప్పల్ శాఖ కన్వీనర్ ఆకుల రాకేష్ ఆధ్వర్యంలో ఉత్సవ సమితి కేంద్ర కమిటీ సభ్యులు, ఉప్పల్ శాఖ సభ్యులు గణేష్ మండపాల వద్ద జాతీయ జెండాతో కలిసి వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఉప్పల్‌లోని భరత్ నగర్, న్యూ భరత్ నగర్, శేషసాయి నగర్, సౌత్ స్వరూప్ నగర్, ఉప్పల్ హిల్స్ ప్రాంతాల్లోని గణేష్ మండపాల వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వందేమాతరం గేయంలోని ఆరు చరణాలను పూర్తి స్థాయిలో ఆలపిస్తూ దేశభక్తిని, జాతీయ ఐక్యతను చాటారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలు 79 సంవత్సరాల స్వాతంత్ర్య స్ఫూర్తిని స్మరించుకుంటున్న వేళ, వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు. జాతీయ జెండా ఆవిష్కరణతో పాటు వందేమాతరం గేయాలాపన నిర్వహించి దేశభక్తి భావాలను ప్రజల్లో పెంపొందించేందుకు కృషి చేశారు.ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కేంద్ర కమిటీ సభ్యులు, ఉప్పల్ శాఖ సభ్యులు, ఆయా గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞంలో పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్ విశ్వకర్మ యజ్ఞంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న యువనేత

**రామంతాపూర్, సెప్టెంబర్ 17 ( మన మీ వార్త):**





రామంతాపూర్ శ్రీ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యజ్ఞ కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
శ్రీ విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, భక్తిభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ శ్రీ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు బ్రహ్మశ్రీ నాగారం శ్రీనివాస్ చారి, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడు నామ్ రాజ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు భాను, బాలయ్య రామచంద్ర చారి, గోవిందారం కోటేశ్వర్ చారి, రామంతాపూర్ విశ్వకర్మ సంఘం నాయకులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఘనంగా 'దీప ఆశీర్వాదం' కార్యక్రమం -- ఇంటింటా వెలిగిన దీపాలు

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్**

**నాచారం సెప్టెంబర్ 17 ( మన మీ వార్త):**





దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా పక్షోత్సవాల్లో భాగంగా, 'దీప ఆశీర్వాదం' కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బీజేపీ పోతగాని విజయ గోపాల్ గౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఇంటా బయటా దీపాలు వెలిగించి ప్రధాని మోడీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయనకు దీర్ఘాయుష్షును ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా గోపాల్ గౌడ్ మాట్లాడుతూ... "దేశ ప్రజల సంక్షేమం కోసం, దేశాన్ని విశ్వగురుడిగా తీర్చిదిద్దడానికి నిరంతరం శ్రమిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం దేశానికి ఎంతో స్ఫూర్తిదాయకం. ఆయన ఆయురారోగ్యాలతో దేశానికి మరింత సేవ చేసేలా దీవెనలు కోరుతూ మా ఇంటి వద్ద ఈ దీపోత్సవాన్ని నిర్వహించడం ఎంతో సంతోషాన్నిచ్చింది" అని తెలిపారు.దేశ ప్రగతే ధ్యేయంగా ముందుకు సాగుతున్న నాయకుని జన్మదిన వేడుకలను ఇలా పండుగ వాతావరణంలో జరుపుకోవడం ద్వారా దేశభక్తిని చాటుకున్నామని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మరియు స్థానిక శ్రేయోభిలాషులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి ఉత్సవాలు

**- ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్**

**మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 17**



శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి ఉత్సవాల కార్యక్రమాలను హుజురాబాద్ పట్టణంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందమాంబ సమేత దేవాలయంలో గురువారం విశ్వకర్మ భగవాన్ జయంతి ఉత్సవాలు కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.జయంతోత్సవాల్లో భాగంగా ముందుగా విశ్వకర్మ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ యజ్ఞ కార్యక్రమంలో విశ్వకర్మ బంధువులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యజ్ఞ మహోత్సవం అనంతరం విశ్వకర్మ భగవాన్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా కొనసాగుతూ అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుంది. అక్కడ విశ్వకర్మ భగవాన్ పతాకాన్ని ఆవిష్కరించి జయంతోత్సవాలను మరింత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వకర్మ సమాజానికి చెందిన పలువురు మాట్లాడుతూ విశ్వకర్మ భగవాన్ జయంతోత్సవాలు ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. సమాజంలోని ఐక్యతను చాటుతూ, ఆధ్యాత్మిక సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, 22వ వార్డు కౌన్సిలర్ వడ్లూరి శ్రీలేఖ, దేవాలయ కమిటీ సభ్యులు, విశ్వకర్మ బంధువులు, మనుమయ సంఘ సభ్యులు, స్వర్ణకార సంఘ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా భక్తులు, సమాజ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై విశ్వకర్మ భగవాన్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.విశ్వకర్మ భగవాన్ జయంతోత్సవాల సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. నిర్వాహకులు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం





**- కెసిఆర్ అక్రమంగా దోచుకున్న భూమిని రేవంత్ రెడ్డి దళితులకు పంచుతాననడం హర్షనీయం**

**- దళితుల జోలికొస్తే బిఆర్ఎస్ పార్టీకి పాడె కడతాం**

**మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 17**

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అక్రమంగా దోచుకున్నటువంటి 388 ఎకరాల భూమిని ఎనిమిది వందల దళిత కుటుంబాలకు పంచుతానని అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను హర్షిస్తూ హుజురాబాద్ మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ సందమల్ల పుణ్య-బాబు ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు గార్ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.తదానంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రావు చేసినటువంటి వాక్యాలను ఖండిస్తూ వెయ్యి డప్పులతో కేసీఆర్ ఫామ్ హౌస్ ను ముట్టడించడానికి వెళ్లిన దళితులను అవమానపరుస్తూ దళితులు నడిచిన నేలను పసుపు నీళ్లతో శుద్ధి చేసే కార్యక్రమాన్ని చేపట్టడం దుశ్చర్య అన్నారు. దళితులు నడిచిన ఏ భూమినైతే పసుపు నీటితో శుద్ధి చేశారో అదే భూమిని దళిత కుటుంబాలకు పంచుతాననే రేవంత్ రెడ్డి ప్రకటన గొప్ప విషయమని తెలిపారు. దళిత జాతిని కేసీఆర్ ఇంత అవమాన పరుస్తున్న బిఆర్ఎస్ పార్టీలో ఉన్న దళిత నాయకులు, కార్యకర్తలు నోరు విప్పకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ఈ కంప్యూటర్ కాలంలో కూడా ఇప్పటికీ దళితులను ఇంత చిన్నచూపు చూస్తూ కించపరుస్తున్న బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ రాష్ట్ర దళితులంతా ఏకమై పాడె కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సందమల్ల నరేష్, జంగ అనిల్, దుబాసి బాబు, బత్తిని రవీందర్ గౌడ్, మోరే ఉపేందర్, కెఆర్ బిక్షపతి, కొలుగూరి సమ్మయ్య, ఎర్ర వంశీ, గద్దల కార్తీక్, వరుణ్, అన్వేష్, శ్రీకాంత్, ప్రభాకర్, కీర్తన్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపాల్ సస్పెండ్ చేయాలి....

**- తెలంగాణ విద్యార్థి యువజన సమితి రాష్ట్ర అధ్యక్షులు కర్రే శ్రీధర్ రెడ్డి**

**మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 17**



హుజురాబాద్ పట్టణ శివారు లో గల మహాత్మా జ్యోతిభా పూలే గురుకుల పాఠశాల వీణవంక, ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని శ్రీధర్ రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత కొన్ని రోజుల నుండి ప్రిన్సిపల్ అందులో పని చేసే కొంతమంది సిబ్బంది అందులో చదువుకునే విద్యార్థుల తల్లి తండ్రుల వ్యక్తిగత విషయాలను తోటి విద్యార్థుల ముందు దూర్భషా ఆడినట్టుగా మాట్లాడుతూ తోటి విద్యార్థుల ముందు అవహేళన చేస్తున్నారు.. అది భరించలేక కొంతమంది విద్యార్థులు పాఠశాల నుండి పారిపోవడం కూడా జరిగింది. కొంతమంది రోడ్డుపై నిరసన చేయడం కూడా జరిగింది.అలా నిరసన వ్యక్తం చేసిన కొంతమంది విద్యార్థులను ప్రిన్సిపాల్ హాస్టల్లో మళ్ళీ ఇంటర్ ప్రవేశం లేకుండా విద్యార్థులను వేధింపులకు గురి చేశారు. ఇప్పటికి కూడా కొంతమంది విద్యార్థులు ఆ వసతి గృహం నుండి వెళ్లి వేరే పాఠశాలల్లో చదువుకుంటున్నారు. కొంతమంది విద్యార్థులు చదువునే మానేశారు.గతం లో కూడా పేద విద్యార్థుల తల్లిదండ్రుల పట్ల చులకన భావం, వాళ్ళతో కాళ్ళు మొక్కించుకునేలా చేసుకోడం, విద్యార్థుల సమస్యలు పట్టించుకోకపోవడం, కనీస వసతులు బాత్రూమ్ టాయిలెట్స్ సరిగా లేక పిల్లలు బయటకి వెళ్ళడం జరుగుతుంది. నిన్న మొన్న విద్యార్థులు పారిపోవడం, రాత్రుళ్ళు బయట తిరగటం పోలీస్ వాళ్ళకి దొరకడం, తరచు విద్యార్థులను ఇంటికి పంపించడం స్టాఫ్ నర్స్ ఏ విద్యార్థిని పట్టుకుని ముట్టుకుని గాయాలను చూసింది లేదు అవి పెద్దగా మరినాక ఇంటికి పంపడం. ఈ మధ్యలో కూడా 9 వ తరగతి చదువుతున్న విద్యార్థి ఒక 7 వ తరగతి చదువుతున్న విద్యార్థిని క్రమశిక్షణ విషయం లో మందలించగా సదరు విద్యార్థి పాఠశాల బయటికి వచ్చి ఒక పేరెంట్ దగ్గర ఫోన్ తీసుకుని తన తండ్రికి సమాచారం ఇవ్వడం, తండ్రి వచ్చి సుమారు సాయంత్రం 5 గంటల ప్రాంతం లో విద్యార్థులు అందరూ చూస్తుండగా 9 వ తరగతి విద్యార్థిని కొట్టడం జరిగింది. విద్యార్థి మెడ చుట్టూ తీవ్ర గాయాలు అవడం జరిగింది. ఆ సమయం లో పాఠశాల లో ప్రిన్సిపాల్ లేకపోవడం, వార్డెన్ మరియు స్టాఫ్ నర్స్ పట్టించుకోకపోవడం గమనార్హం. పిల్లలు గుమిగూడిన తర్వాత సిబ్బంది బయటికి రావడం విద్యార్థిని హాస్పిటల్ తీసుకోవడం జరిగింది. సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే ఈ సంఘటన నా జరిగిందని, లక్షల జీతాలు తీసుకుంటూ విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేస్తున్నట్టుగా ఈ సంఘటన కనబడుతుంది. ఇది ఇలాగే వదిలేస్తే రేపు ఇంకేదైనా పెద్ద సంఘటన జరుగుతే ఎవరు బాధ్యత వహిస్తారని తల్లిదండ్రులు విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. ఇంత జరుగుతున్నా కూడా అర్.సీ.ఓ ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంతటితో విద్యార్థిని సముదాయించి, మిగతా విద్యార్థుల్ని విషయం బయటకి వెళ్లకూడదని అక్కడ సిబ్బంది బెదిరించినట్టు సమాచారం. ఇప్పటికైనా ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తారని హెచ్చరించారు

## హెచ్ఎంటీ నగర్‌లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**- జెండా ఆవిష్కరించిన బీజేపీ మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్**

**నాచారం, సెప్టెంబర్ 17 ( మన మీ వార్త):**



తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని హెచ్ఎంటీ నగర్ డివిజన్ శక్తి కేంద్ర ఇంచార్జ్ మంజులవాణి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం నిజాం నవాబు, రజాకార్ల పాలనలో కొనసాగిందన్నారు. నిజాం అరాచకాలను, రజాకార్ల దుర్మార్గాలను ఎదిరిస్తూ తెలంగాణ ప్రజలు సాగించిన సాయుధ పోరాటం చరిత్రాత్మకమైనదని పేర్కొన్నారు. ప్రజల త్యాగాలు, సర్దార్ వల్లభాయ్ పటేల్ దృఢ సంకల్పంతో చేపట్టిన ఆపరేషన్ పోలో (పోలీస్ చర్య) ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానానికి విముక్తి లభించిందని గోపాల్ గౌడ్ తెలిపారు. తెలంగాణ ప్రజల విముక్తి కోసం ప్రాణాలర్పించిన అమరవీరులు, స్వాతంత్ర్య సమరయోధులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన బాధ్యత ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లం చంద్రమౌళి, జిల్లా కార్మిక విభాగం కన్వీనర్ కర్నాటి యోగేశ్వర్ రెడ్డి, డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు గంధ మల్ల గోపి, సత్యనారాయణ, మీనయ్య, సాగర్, నాగరాజు సుధాకర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విశ్వకర్మ భగవానుని ఆశీస్సులతోనే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోంది

**– బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోతగాని గోపాల్ గౌడ్**

**నాచారం, సెప్టెంబర్ 17 ( మన మీ వార్త):**

విశ్వకర్మ భగవానుని ఆశీస్సులతోనే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోతగాని గోపాల్ గౌడ్ అన్నారు. నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (డీపీఎస్) ఆవరణలో బీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రామికులు, కార్మికులు, ప్రజలందరికీ విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గోపాల్ గౌడ్ మాట్లాడుతూ సృష్టికర్త, మొట్టమొదటి శిల్పి, ఇంజనీర్‌గా భగవాన్ విశ్వకర్మను



కొలుస్తారని, ఆయన ఆశీస్సులు ప్రతి కార్మికుడిపై ఉండాలని ఆకాంక్షించారు. సమాజ నిర్మాణంలో, దేశ అభివృద్ధిలో శ్రామికులు, చేతివృత్తిదారులు, టెక్నీషియన్ల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేతివృత్తిదారులను ఆదుకునేందుకు పీఎం విశ్వకర్మ యోజనను తీసుకొచ్చిందని, ఈ పథకం ద్వారా వేలాది మందికి ఆర్థిక భరోసా లభిస్తోందని తెలిపారు. యువత సాంప్రదాయ వృత్తులతో పాటు ఆధునిక నైపుణ్యాలను పెంపొందించుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ జనరల్ సెక్రటరీ కోటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్లు యాదగిరి, ఈ. ధనంజయ, వై. శ్రీనివాస్, కె. అనురాధ, ఆర్గనైజర్ సెక్రటరీ కొమరయ్య, కె. రమ, పి. వెంకటేశం, చంద్రమౌళి, ఎం. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**– జెండాను ఆవిష్కరిస్తున్న బిజెపి నాయకులు**

**చిట్యాల సెప్టెంబర్ 17 (మీవార్త)**

చిట్యాల మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ చిట్యాల మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి చిట్యాల మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్లా శ్రీనివాస్ రెడ్డి హాజరై జాతీయ జెండా ఆవిష్కరించి అనంతరం మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ
తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు. తెలియజేస్తూ..
1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, నిజాం నిరంకుశ పాలనలో తెలంగాణ ప్రజలు మరో 13 నెలల పాటు బానిసత్వంలో మగ్గారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో జరిగిన ఆపరేషన్ పోలో ద్వారా 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు నిజమైన విమోచనం లభించింది.
ఈ విమోచన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులను, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన యోధులను ఈ సందర్భంగా స్మరించుకుంటున్నాం.



వారిత్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వపరిపాలన. నిజాం పాలన నుండి విముక్తి పొంది 78 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, తెలంగాణ ఆత్మగౌరవాన్ని, అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేద్దాం.అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుదగాని శ్రీనివాస్ .సీనియర్ నాయకులు తీగల జగ్గయ్య. జిల్లా కార్యవర్గ సభ్యులు గుండా సురేష్ .గజనాల రవీందర్. వల్లాల ప్రవీణ్. చింతల రాజేందర్. కింసారపు ప్రభాకర్. రాయిని శ్రీనివాస్. చేన్నవేణి సంపత్ .కదం రాజు. కల్వచర్ల కిషోర్ .ఉమ్మడివేని రాజేష్. తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

**పరకాల ప్రతినిధి మన మీ వార్త**

హనంకొండ జిల్లా పరకాల నియోజకవర్గంలో తెలంగాణ విమోచన దినోత్సవం మరియు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ నాయకత్వంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు , సీనియర్ నాయకులు డా. సిరింగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శక్తి స్థల్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పరకాల అమరధామం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. పగడాల కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ, తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వారి త్యాగాలు, పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని



పేర్కొన్నారు. దేశ సేవాభావంతో ముందుకు సాగుతూ ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని అన్నారు.

అలాగే విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ పరకాల మున్సిపాలిటీ కౌన్సిలర్లు కుక్కల విజయకుమార్, బెజ్జంకి పూర్ణ చారి, ఆకుల లావణ్య శ్రీధర్, పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కాచం గురు ప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షుడు మిడిదొడ్డి నరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు సంగా పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, రాష్ట్ర కిసాన్ మోర్చా లీగల్ సెల్ సభ్యులు వేముల సదా రాణి ఆంజనేయులు నాయకులు పావుశెట్టి సునీత శ్రీనివాస్, దంచనాదుల కిరణ్, ఓబీసీ జిల్లా అధికార ప్రతినిధి ఉడుత చిరంజీవి, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దుబాసి కృష్ణ ప్రసాద్, పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, నడిగూడ మండల అధ్యక్షులు ఎరుకలి దివాకర్, మాజీ సర్పంచ్ సిరంగి సతీష్ కుమార్, సీనియర్ నాయకులు చిన్న జంగారెడ్డి, మేకల రాజు, బాసాని సోమరాజు, పరకాల మాజీ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, కానుగుల గోపీనాథ్, కోడెల లింగమూర్తి, ముత్యాల దేవేందర్, మెంతుల సురేష్, కుంట మల్ల గణేష్, తడక విక్రం గౌడ్, గుడిగంటి రఘుపతి గౌడ్, సారంగ నరేష్, రంతు, ఆకుల రాంబాబు, మంతెన సంతోష్, కొలనుపాక రేవంత్ సిద్దు తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవ వేడుకలు



**పటాన్ చేరు సెప్టెంబర్ 17 మీ వార్త ప్రతినిధి :**

అమీన్‌పూర్: భారతీయ జనతా పార్టీ అమీన్‌పూర్ మున్సిపాలిటీ కన్వీనర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆగారెడ్డి గారి ఆధ్వర్యంలో వందనపురి కాలనీ పార్టీ కార్యాలయం వద్ద గురువారం సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశభక్తి నినాదాలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెలి రవీందర్, జనరల్ సెక్రెటరీలు ఆకుల సాయి శ్రవణ్, కొత్తపల్లి రమేష్, రమేష్ రెడ్డి, రఘు పటేల్, లక్ష్మయ్య, పొన్నం ప్రభాకర్, శ్రీనివాస్, పాండురంగారావు, రమాదేవి, తులసి, సునీత, భారతీ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోడుప్పల్ సర్కిల్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

**– జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ కమిషనర్ ఏ శైలజ**

**బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్ 17(మన మీ వార్త)**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ బోడుప్పల్ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ గురువారం17వ తేదీన మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్





సర్కిల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజ, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ సర్కిల్‌కు చెందిన మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 22ఏ భూముల వివాదాలకు పరిష్కారం.. 30 రోజుల్లో న్యాయం జరిగేలా చర్యలు

**హైదరాబాద్ :** తెలంగాణలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న నిరుపేదల ఆస్తుల వివాదాలను వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. సీసీఎల్ఏ, న్యాయశాఖ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఉన్నతాధికారులతో హైపవర్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. యూఎల్‌సీ భూములు, ఆమోదిత లేఅవుట్లలో ప్రభుత్వ భూములు, సింగరేణి కోల్‌బెల్ట్, జీవో 59, జీవో 118, అసైన్డ్ భూములు, ఇందిరమ్మ ఇళ్లు, నాలా రుసుములు, అనధికార లేఅవుట్లు, లీజ్‌హోల్డ్ ఆస్తులు, భూదాన్ భూములు తదితర 12 అంశాలపై ప్రభుత్వం పరిష్కార చర్యలు ప్రకటించింది.తెలంగాణలో 22ఏ నిషేధిత జాబితాలో చేరిన నిరుపేదల ఆస్తుల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఈ అంశంపై బుధవారం అసెంబ్లీలో జరిగిన స్వల్పకాలిక చర్చలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. 22ఏ నిషేధిత జాబితా వివాదాల పరిష్కారానికి సీసీఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఉన్నతాధికారితో హైపవర్ ఆఫీసర్స్ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహణ




**లక్ష్మణ్ చందా, సెప్టెంబర్ 17(మన మీ వార్త)**

తెలంగాణ విమోచన దినం సందర్భంగా లక్ష్మణ్ చందా మండలం, రాచాపూర్, ధర్మారం, పిచరా, మునిపల్లి, పార్ పెల్లి, వడ్యాల్, పలు గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూషి ముత్యం , ఉప సర్పంచ్ పోశెట్టి , వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొని అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ విమోచన కోసం పోరాడిన యోధుల స్ఫూర్తితో ముందుకు సాగాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## చిట్యాల లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**– జెండాను ఆవిష్కరిస్తున్న బిజెపి నాయకులు**

**చిట్యాల సెప్టెంబర్ 17 (మీవార్త)**

చిట్యాల మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ చిట్యాల మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య






అతిథిగా బిజెపి చిట్యాల మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్లా శ్రీనివాస్ రెడ్డి హాజరై జాతీయ జెండా ఆవిష్కరించి అనంతరం మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ.. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు. తెలియజేస్తూ..1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, నిజాం నిరంకుశ పాలనలో తెలంగాణ ప్రజలు మరో 13 నెలల పాటు బానిసత్వంలో మగ్గారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో జరిగిన ఆపరేషన్ పోలో ద్వారా 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు నిజమైన విమోచనం లభించింది. ఈ విమోచన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులను, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన యోధులను ఈ సందర్భంగా స్మరించుకుంటున్నాం. వారిత్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వపరిపాలన. నిజాం పాలన నుండి విముక్తి పొంది 78 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, తెలంగాణ ఆత్మగౌరవాన్ని, అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేద్దాం.అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుదగాని శ్రీనివాస్ .సీనియర్ నాయకులు తీగల జగ్గయ్య. జిల్లా కార్యవర్గ సభ్యులు గుండా సురేష్ .గజనాల రవీందర్. వల్లాల ప్రవీణ్. చింతల రాజేందర్. కింసారపు ప్రభాకర్. రాయిని శ్రీనివాస్. చేన్నవేణి సంపత్ .కదం రాజు. కల్వచర్ల కిషోర్ .ఉమ్మడివేని రాజేష్. తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల ప్రతినిధి మన మీ వార్త**

హనంకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, అమరధామం యందు నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాష్ట్ర ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, త్యాగాల ఫలితంగా రాష్ట్రం సాధించిన ప్రగతిని గుర్తు చేసుకున్నారు.ప్రజలకు మరింత మెరుగైన పాలన, సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత,పరకాల అమరరామం మరో జలియన్ వాలాబాగ్ అన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

**కాసిపేట, సెప్టెంబరు 17:(మన మీ వార్త మండల ప్రతినిధి)**



తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని కాసిపేట మండలం ముత్యంపెల్లి గ్రామంలో గురువారం భాజపా ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు సూరం సంపత్‌కుమార్, సీనియర్ నాయకుడు పెద్దపల్లి శంకర్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని కాసిపేటలోని గణనాథుని ఆలయ సన్నిధిలో భాజపా నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రెడ్డి బాలరాజు, మండల ఉపాధ్యక్షులు నగరపు ప్రసన్న, రెడ్డి చారులత, మహిళా మోర్చా అధ్యక్షురాలు వనిత, నాయకులు ఆయిలి సురేందర్, దుర్గం రాయలింగు, రోహిత్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతి నగర్‌లో అక్రమ నిర్మాణాల తొలగింపు

---స్టిల్ట్ ఫ్లోర్‌లో నిర్మించిన గది, రోడ్డు వైపు బాల్కనీ తొలగింపు





**ఉప్పల్, సెప్టెంబర్ 17 ( మన మీ వార్త):**

ఉప్పల్ నియోజకవర్గం బీరప్పగడ్డ ప్రశాంతి నగర్‌లోని ఉప్పల్ సర్కిల్--9 పరిధిలో అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు తొలగించారు. ఉప్పల్ జోన్, మేడ్చల్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) పరిధిలో ఈ చర్యలు చేపట్టారు.

ప్రశాంతి నగర్‌లోని ఓ భవనంలోని స్టిల్ట్ ఫ్లోర్ పార్కింగ్ స్థలంలో నిర్మించిన గదిని, రోడ్డు వైపు బాల్కనీని అధికారులు కూల్చివేశారు. పార్కింగ్ స్థలాన్ని ఇతర అవసరాలకు వినియోగించడం, రహదారి వైపు అక్రమంగా నిర్మించిన బాల్కనీ కారణంగా చేపట్టిన ఈ చర్యల్లో భాగంగా నిర్మాణాలను తొలగించారు. ఈ కూల్చివేత చర్యలను ఏసీపీ నాగిరెడ్డి పర్యవేక్షణలో చైన్‌మెన్ రవీందర్, ఎన్‌ఏసీ ఇంజనీర్ రవికుమార్ తదితరులు నిర్వహించారు. అక్రమ నిర్మాణాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## అంబేద్కర్ ను కించపరిస్తే ఊరుకోం రచయితపై చర్య తీసుకోవాలని ఐఎంఏ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఆనందరావు ఫిర్యాదు

**మీ వార్త సెప్టెంబర్ 17 సూర్యాపేట జిల్లా ప్రతినిధి**



సూర్యాపేట జిల్లా కేంద్రం... రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను అవమానిస్తూ 'Fabricated Leader పుస్తకం రాసిన రచయిత హమారా ప్రసాద్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఐఎంఏ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఆనందరావు సూర్యాపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం సూర్యాపేట ఇన్స్పెక్టర్ కు ఆయన ఆధ్వర్యంలో అంబేద్కరిస్టులు లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్‌ఆనందరావుమాట్లాడుతూ అంబేద్కర్ ను ఫేక్ లీడర్ గా, ఫేక్ డిగ్రీలతో హీరో అయ్యాడని చూపిస్తూ రాసిన ఈ పుస్తకం దేశవ్యాప్తంగా ఉన్న అంబేద్కరిస్టుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉంది. ఇది కావాలనే చేస్తున్న కుట్ర. రాజ్యాంగాన్ని అవమానించడమే" అని మండిపడ్డారు. వెంటనే రచయితపై కేసు నమోదు చేసి, నేడు జరగబోయే పుస్తకావిష్కరణను నిలిపివేయాలని డాక్టర్ ఆనందరావులి డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఆశయాల కోసం చివరి వరకు పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు.

## మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా అలుగువెల్లి సుదర్శన్ రెడ్డి నియామకం

శుభాకాంక్షలు తెలిపిన సింగిరెడ్డి పద్మారెడ్డి

**బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్ 17 (మన మీ వార్త)**



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా అలుగువెల్లి సుదర్శన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పార్టీ బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి సుదర్శన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలని. భవిష్యత్తులో మరింత రాజకీయ ఉన్నతిని సాధించాలని సింగిరెడ్డి పద్మారెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులకు గుర్రాల వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి యువకుడు మృతి

**లక్ష్మణ్ చందా, సెప్టెంబర్ 17(మన మీ వార్త)**



మండలంలోని పారుపల్లి గ్రామం లో విద్యుత్ షాక్ తగిలి యువకుడు దుర్మరణం చెందాడు. వివరాల్లోకి వెళితే గురువారం రోజున సాయంత్రం నాలుగు గంటల సమయంలో దావా వినేష్ వయస్సు 32 యాదవ కులం పార్ పెల్లి గ్రామ శివారులో తమ యొక్క వ్యవసాయ భూమిలోని గడ్డిని కోయుటకు గ్రాస్ కట్టర్ తీసుకొని వెళ్ళినాడు రాత్రి సమయం ఆరున్నర అవుతున్న తమ కొడుకు ఇంటికి రాకపోయే సరికి అనుమానం వచ్చి మృతుడి తండ్రి అయిన చిన్న గంగన్న పొలంలోకి వెళ్లి చూడగా పొలం గట్టుమీద ఉన్న ఎలక్ట్రిక్ పోల్కు ఉన్న స్టార్టర్ బాక్స్ నుండి పోలు కు ఉండే కనెక్టింగ్ వైరు కొంచెం డ్యామేజ్ అయి ఉండడం వల్ల అది ప్రమాదవశాత్తు మృతుడు పోల్ దగ్గర ఉన్న ఒడ్డు మీద గడ్డిని కట్ చేస్తూ ఉన్న సమయంలో అతను వేసుకున్న గ్రాస్ కటింగ్ మిషన్ యొక్క అడుగు భాగంలో ఉన్న అల్యూమినియం ఫయల్ దానికి తగిలి కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే పడిపోయి మరణించాడని మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణి పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

- నిర్మాణ పనులు వేగవంతం చేయాలి.. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

**కాసిపేట, సెప్టెంబరు 17: (మన మీ వార్త మండల ప్రతినిధి)**

మండల ప్రత్యేక అధికారి మత నిరటి రాజేశ్వరి ఆధ్వర్యంలో గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల ప్రజా



పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి మండలంలోని సర్పంచులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ ఐక్య సంఘాల భవనాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రత్యేక అధికారి అధికారులను, సర్పంచులను ఆదేశించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు.

**నీటి సంరక్షణకు చర్యలు**

భూగర్భ జలాల పెంపునకు చేపడుతున్న నీటి సంరక్షణ పనుల పురోగతిని సమావేశంలో సమీక్షించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టేలా అవసరమైన పనులు చేపట్టాలని సూచించారు. వికసిత్ భారత్ గ్రామీణ పథకం కింద గ్రామపంచాయతీల్లో మౌలిక వసతుల కల్పన, సామగ్రి సంబంధిత పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

**- పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి**

గ్రామాల్లో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని సూచించారు. స్వచ్ఛభారత్ మిషన్ పనులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు.

**వీధి దీపాల నిర్వహణ**

గ్రామాల్లో వీధి కుక్కల సమస్య పరిష్కారానికి ఏబీసీ కేంద్రాల ద్వారా చర్యలు చేపట్టాలని, కోతుల బెడద నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని అన్ని వీధి దీపాలు సక్రమంగా పనిచేసేలా నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు.

**పింఛన్ల వివరాలు**

చేయూత పథకం కింద మొత్తం 596 దరఖాస్తులను ఆన్‌లైన్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఇందులో వితంతు పింఛన్లు 344, ఒంటరి మహిళల పింఛన్లు 79, దివ్యాంగుల పింఛన్లు 166, చేనేత కార్మికుల పింఛన్ ఒకటి, కల్లుగీత కార్మికుల పింఛన్లు ఆరు ఉన్నట్లు వివరించారు.



జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద 28 మందికి ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున మొత్తం రూ.5.60 లక్షలు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు సమావేశంలో వెల్లడించారు.

**నిధులను ప్రాధాన్యతతో వినియోగించాలి**

16వ ఆర్థిక సంఘం నిధులను గ్రామాల్లో అత్యవసర, ప్రాధాన్యత కలిగిన పనులకు మాత్రమే వినియోగించాలని సూచించారు. గ్రామపంచాయతీల సొంత ఆదాయ వనరులను పెంచుకునేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రత్నం సుకుమారి, ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య, సింగిల్‌విండో చైర్మన్ శంకర్‌గౌడ్, ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంపీవో షేక్ సఫ్దర్ అలీ, వైద్యాధికారి శ్రీవిద్య, ఎంఈవో వెంకటేశ్వరస్వామి, ఎన్.వినయ్, మిషన్ భగీరథ ఏఈఈ, జగన్ పీఆర్ ఏఈ, చల్ల ప్రభాకర్, వ్యవసాయ అధికారి, అశోక్ ఇరిగేషన్ ఏఈఈ, అంజయ్య డిటి , విద్యుత్ ఏఈ కవిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, నవీన్‌కుమార్ ఏపీవో తో పాటు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో బీజేపీని మరింత బలోపేతం చేస్తాం

- మండల అధ్యక్షుడు సంద వెంకటేష్ --- ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు
- మెంటేపల్లి, కదుకుంట్ల, చీమనగుంటపల్లిలో పాలాభిషేకం... కేక్ కట్
- జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ విమోచన దినోత్సవం
- చరిత్రను భావితరాలకు తెలియజేయాలి: సంద వెంకటేష్
- గ్రామాల్లో బీజేపీకి బలం పెంచుతాం...మండల అధ్యక్షుడు సంద వెంకటేష్

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 17 మీ వార్త**

వనపర్తి జిల్లా కదుకుంట్ల గ్రామం న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని వనపర్తి మండలంలోని మెంటేపల్లి, కదుకుంట్ల, చీమనగుంటపల్లి గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం సంబరాలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు సంద వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన



కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని పాలాభిషేకం, కేక్ కట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సంద వెంకటేష్ మాట్లాడుతూ ప్రజా సేవకు ప్రాధాన్యతనిస్తూ గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఎగురవేశారు. తెలంగాణ చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని సంద వెంకటేష్ పేర్కొన్నారు. ప్రజల



సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వాకిటి సుదర్శన్, యువమోర్చా మండల అధ్యక్షుడు ఆర్.లవకుమార్‌రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు నీలం రాములు, బీజేపీ వార్డు నెంబర్ నీలం లక్ష్మి, మాజీ సర్పంచ్ దేవన్న, మాజీ వార్డు నెంబర్ సాయిలు, నాగేంద్రం, హనుమంతు, వాకిటి నీలేందర్, ఎం.మధుసూదన్‌రెడ్డి, ఎం.కుమార్ తదితరులు పాల్గొన్నారు...

# గణేష్ ఉత్సవాలలో డీజే, ప్యాడ్ బ్యాండ్ లకు అనుమతి లేదు

- శబ్ద నియంత్రణ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు - ఇన్స్పెక్టర్ డి. జలంధర్ రెడ్డి

**మేడిపల్లి సెప్టెంబర్ 17 (మన మీ వార్త)**

రాబోయే గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు మేడిపల్లి పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి. జలంధర్ రెడ్డి, గురువారం రోజున డీజే, ప్యాడ్ బ్యాండ్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం ఊరేగింపుల్లో డీజేలను వినియోగించేందుకు అనుమతి లేదని ఇన్స్పెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి డీజేలను వినియోగిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్యాడ్ బ్యాండ్, శబ్ద




పరికరాల ద్వారా అధిక శబ్దం చేయరాదని సూచించారు. శబ్ద తీవ్రత 100 డెసిబెల్స్ కు మించితే సంబంధిత ప్యాడ్ బ్యాండ్ ను స్వాధీనం చేసుకొని నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధిక శబ్దం వల్ల చెవి నొప్పి, చెవుల్లో మోగడం, వినికిడి సమస్యలు, అధిక శబ్దం వల్ల ఒత్తిడి పెరగడం, రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలపై ప్రతికూల ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు, అనారోగ్యంతో ఉన్నవారికి ఇబ్బందులు కలగకుండా శబ్ద కాలుష్యాన్ని నియంత్రించాలని సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్యాడ్ బ్యాండ్ నిర్వాహకులు పోలీసుల సూచనలు, శబ్ద నియంత్రణ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. నిమజ్జన ఊరేగింపుల సమయంలో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా పోలీసులకు సహకరించాలని ఇన్స్పెక్టర్ తెలిపారు. గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో సోదరభావంతో నిర్వహించేందుకు ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు సహకరించాలని కోరారు.

# ప్రతిరోజూ ప్రజాసేవా దినంగానే భావించాలి

- ప్రజల రక్షణే పోలీసుల ప్రథమ కర్తవ్యం
- బ్రాధితుల సమస్యలను సానుభూతితో పరిష్కరించాలి
- వనపర్తి జిల్లా ఎస్పీ సునితా రెడ్డి

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 17 మీ వార్త**

వనపర్తి టౌన్ న్యూస్ : తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ సునితారెడ్డి, ఐపీఎస్ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన నిర్వహించి పోలీసు అధికారులు, సిబ్బందికి, జిల్లా ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజల రక్షణ, వారికి నిరంతరం సేవలందించడమే పోలీసుల ప్రథమ కర్తవ్యమని అన్నారు. ప్రజాపాలన స్ఫూర్తిని ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమ విధుల్లో ప్రతిబింబించాలని సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సానుభూతితో విని, చట్టపరంగా పరిష్కరించాలని తెలిపారు. ప్రతి రోజును ఒక సేవా దినంగా భావించి ప్రజలకు అందుబాటులో ఉండాలి అని పోలీసు సిబ్బందికి



సూచించారు. బాధితుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణతో పాటు శాఖల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. తెలంగాణకు ఘనమైన చారిత్రక, సాంస్కృతిక వారసత్వం ఉందని ఎస్పీ పేర్కొన్నారు. శాతవాహనులు, కాకతీయుల వంటి రాజవంశాల పాలనతో తెలంగాణ ప్రాంతం చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతం భారతదేశంలో అంతర్భాగంగా చేరి ప్రజాస్వామ్య పాలనా వ్యవస్థలోకి అడుగుపెట్టిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించు కుంటున్నామని వివరించారు. ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసేలా పోలీసు శాఖ పనిచేయాలి అని ఎస్పీ సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతంగా





వ్యవహరించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి డీఎస్పీ గిరిబాబు, జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ సునంద, వనపర్తి సీఐ సుగంధరత్నం, కొత్తకోట సీఐ ఓడీ రమేష్, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, జిల్లాలోని ఎస్సైలు, పోలీసు అధికారులు, సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# నంది హిల్స్ గణపయ్యకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక పూజలు

– ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్ష...కాలనీతో ప్రత్యేక అనుబంధం ఉందన్న ఎమ్మెల్యే

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 17 మీ వార్త





వనపర్తి టౌన్ న్యూస్ : నంది హిల్స్‌లోని పార్కులో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బుధవారం సందర్శించి గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో పూజలు చేసి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజల జీవితాల్లో సుఖశాంతులు, సౌభాగ్యం వెల్లివిరియాలని కోరుకున్నారు. నంది హిల్స్ కాలనీతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, తనకు ఇల్లు ఉన్న ఈ కాలనీతో పాటు వనపర్తి పట్టణం సమగ్ర అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు.కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించడంతో పాటు వనపర్తి పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం నంది హిల్స్ కాలనీవాసులు ఎమ్మెల్యే మేఘారెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ క్రాంతి గౌడ్, కౌన్సిలర్ కదిరే నాగమ్మ, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కదిరే రాములు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ, వనపర్తి మండల అధ్యక్షుడు రవికిరణ్, రఘుపతిరావు, కాలనీవాసులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు....

# జేసీబీ బిల్లులపై బుద్దారంలో రగడ!

– చేయని పనికి గంటల లెక్కన బిల్లులా? ఒకే పనిపై రెండుసార్లు చెల్లింపుల యత్నమా?

– వార్డు సభ్యుల అభ్యంతరాలతో పంచాయతీ సమావేశం వాయిదా

– ఏడున్నర గంటల బిల్లుపై మహిళా సభ్యురాలి నిలదీత...మరో బిల్లుపై ప్రశ్నల వర్షం

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 17 మీ వార్త

గోపాలపేట మండలం బుద్దారం న్యూస్: గోపాల్పేట మండలంలోని బుద్దారం గ్రామ పంచాయతీలో జేసీబీ బిల్లుల వ్యవహారం తీవ్ర చర్చకు దారితీసింది. గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన డ్రైనేజీ పనులకు సంబంధించిన జేసీబీ వినియోగంపై బిల్లులు సమర్పించడంపై వార్డు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒకే పనికి సంబంధించిన ఖర్చుల విషయంలో మరోసారి పంచాయతీ నుంచి జేసీబీ బిల్లులు చెల్లించడంపై వారు ప్రశ్నలు లేవనెత్తారు. గ్రామ పంచాయతీ పరిధిలో రెండు డ్రైనేజీ నిర్మాణ పనులకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యాయని, మంజూరైన అంచనా వ్యయంలోనే పనికి సంబంధించిన కూలీలు, మెటీరియల్, యంత్రాల వినియోగం తదితర ఖర్చులు ఉంటాయని సభ్యులు పేర్కొన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సంబంధిత పనులకు ఇప్పటికే చెల్లింపులు జరిగి ఉంటే, అదే పనికి జేసీబీ వినియోగం పేరుతో ప్రత్యేకంగా బిల్లు చెల్లించడంపై స్పష్టత ఇవ్వాలని వారు కోరారు.

**నా వార్డులో పని జరగలేదు... బిల్లు ఎలా?**

ఇదే సమయంలో జీపు వెంకటయ్య ఇంటి ముందు జేసీబీతో ఏడున్నర గంటలు పని చేసినట్లు బిల్లు సమర్పించడంపై ఓ మహిళా వార్డు సభ్యురాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. తన వార్డులో అసలు జేసీబీ పని జరగలేదని, తాను పేర్కొన్న ప్రాంతంలో జేసీబీ తిరగడానికి కూడా అవకాశం లేదని ఆమె ప్రశ్నించినట్లు తెలిసింది.పని జరగకపోతే ఏడున్నర గంటలకు బిల్లు ఎలా వచ్చింది?" అంటూ ఆమె నిలదీయడంతో సమావేశంలో చర్చ తీవ్రంగా సాగినట్లు సమాచారం.




**2 గంటల పనికి 4 గంటల బిల్లా?**

మరో వార్డులో జేసీబీ కేవలం రెండు గంటలు మాత్రమే పనిచేసినప్పటికీ నాలుగు గంటలకు బిల్లు ఎలా తయారైంది? అంటూ మరో మహిళా వార్డు సభ్యురాలు ప్రశ్నించినట్లు తెలిసింది. దీంతో జేసీబీ బిల్లుల విషయంలో వాస్తవంగా ఎన్ని గంటలు పని చేసింది? ఎక్కడ పని చేసింది? ఎవరి సమక్షంలో పని చేసింది? అనే అంశాలపై సభ్యులు వివరాలు కోరారు.

**ఎంబీ రికార్డులు ఏం చెబుతున్నాయి?**

బిల్లులు చెల్లించే ముందు సంబంధిత పనులకు సంబంధించిన మెజర్‌మెంట్ బుక్ (ఎంబీ), వర్క్ రికార్డులు, జేసీబీ వినియోగ వివరాలు, పనుల ధృవీకరణ, బిల్లులు తదితర రికార్డులను పరిశీలించాల్సిన అవసరం ఉందని సభ్యులు పేర్కొన్నారు. రికార్డుల్లో నమోదైన పని పరిమాణం, వాస్తవంగా జరిగిన పని, జేసీబీ పనిచేసిన సమయం తదితర అంశాలను సరిపోల్చి చూడాలని కోరారు.

**సమావేశంలో సభ్యుల ప్రశ్నలతో వాయిదా...**

జేసీబీ బిల్లులపై పూర్తిస్థాయిలో రికార్డులను పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని వార్డు సభ్యులు పట్టుబట్టడంతో పంచాయతీ సమావేశాన్ని తదుపరి రోజుకు వాయిదా వేసినట్లు సమాచారం.ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత బిల్లులు, ఎంబీ రికార్డులు, పనుల అంచనాలు, చెల్లింపుల వివరాలు, జేసీబీ పని చేసిన ప్రదేశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని గ్రామస్తులు కోరుతున్నారు.అయితే జేసీబీ బిల్లుల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు అధికారిక విచారణలో నిర్ధారణ కావాల్సి ఉంది. సంబంధిత అధికారులు రికార్డులను పరిశీలించిన అనంతరం వాస్తవ పరిస్థితి స్పష్టమయ్యే అవకాశం ఉంది...

# సెప్టెంబర్ 17 ను స్ఫూర్తిని మరోసారి గుర్తుచేసుకోవాలి

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిని మరింత సమర్థవంతంగా కొనసాగించాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రామగుండం కమిషనరేట్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

కమిషనరేట్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్





**మంచిర్యాల** : సెప్టెంబర్ 17 సందర్భం గా ఈ స్ఫూర్తిని మరోసారి గుర్తుచేసుకుని, తెలంగాణ రాష్ట్ర అభివృ ద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిని మరింత సమర్థవంతంగా కొనసాగించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కు అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీసు ల గౌరవ వందనం స్వీకరించి, కమిషనరేట్ కార్యాలయ భవనం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతంతో పాటు రాష్ట్ర గీతం లి"జయ జయహే తెలంగాణ "ను ఆలపించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులు, సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలందరికీ ఎంతో ప్రాముఖ్యత కలిగిన చారిత్రక దినమని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం తెలంగాణ ప్రాంతం ప్రజాపాలనలోకి వచ్చిన సెప్టెంబర్ 17వ తేదీకి చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు.ఇదే రోజున అప్పటి నిజాం పాలన నుంచి తెలంగాణ ప్రాంతం భారత యూనియన్‌లో విలీనమై,సమగ్ర భారతదేశంలో అంతర్భాగంగా మారిందన్నారు.ఈ చారిత్రక పరిణా మం కోసం నాడు ఎన్నో త్యాగాలు, బలిదానాలు చేసిన వారందరినీ ఈ సందర్భంగా గౌరవంగా స్మరించుకోవాలని తెలిపారు.వారి త్యాగాలను ఎల్లప్పుడూ గుర్తు చేసుకుంటూ దేశ సమగ్రత, ఐక్యతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ శాంతి, సౌభ్రాతృత్వం, అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేసేలా ప్రోత్సహించా లని సూచించారు. పోలీస్ శాఖ తరపున ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, వారికి భద్రత, సౌకర్యాలు కల్పించడం, శాంతి భద్రతలను మరింత పటిష్టంగా పరిరక్షించడం తమ ప్రధాన బాధ్యత అని పోలీస్ కమిషనర్ తెలిపారు.ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి భద్రత, సంక్షేమం కోసం పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తోందన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు ఉత్తమమైన పోలీస్ సేవలు అందిస్తూ, శాంతిభద్రతలను సమర్థవం తంగా పరిరక్షిస్తూ,రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందిం చేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె.శ్రీనివాస్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్,ప్రవీణ్ కుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు,ఏవో శ్రీనివాస్, ఆర్ఐలు మల్లేశం, దామోదర్,రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని టూటౌన్ సీఐ ప్రసాద్ రావు,రామగుండం సీఐ కృష్ణ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, వివిధ విభాగాల ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు,సీపీఓ సిబ్బంది,వివిధ విభాగాల సిబ్బంది, ఏఆర్ సిబ్బంది, ప్రత్యేక బృందాల సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజనుల హక్కుల పరిరక్షణే బీఆర్ఎస్ ధ్యేయం : మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

కాసిపేట, సెప్టెంబర్ 17:(మన మీ వార్త మండల ప్రతినిధి)



మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దుబ్బగూడెం ఆదివాసీ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముత్యంపల్లి మాజీ సర్పంచ్ ఆడే బాదు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన రిజర్వేషన్లను ఆరు నుంచి పది శాతానికి పెంచుతూ కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కొనియాడారు. ఈ నిర్ణయానికి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా గిరిజనులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 22ఏ చట్టం వల్ల గిరిజనులు తమ భూములపై హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 22ఏ లో పెట్టిన భూములకు విముక్తి కల్పించే వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం ఆగదని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో రైతులు రైతు బంధు రైతు బీమా, ఎరువులు సకాలంలో అందించి అండగా నిలిచారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలు ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

– మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

కాసిపేట, సెప్టెంబరు 17: (మన మీ వార్త మండల ప్రతినిధి)





ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కాసిపేట మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం వేడుకలు నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రత్నం సుకుమారి, ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య, సహకార సంఘం చైర్మన్ శంకర్‌గౌడ్, ఎంపీవో షేక్ సప్దర్ అలీ, సూపరింటెండెంట్ ఏ.లక్ష్మయ్య, సీనియర్ సహాయకులు ఏ.లక్ష్మీనారాయణ, రాజమణి, జూనియర్ సహాయకులు, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే పలు పాఠశాలల్లోనూ జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు.

## ఐదు లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి దొరికిన కీసర సీఐ, ఎస్సై

**మేడ్చల్** బుధవారం రాత్రి కీసర చెరువు దగ్గర ఛేజింగ్ జరిగింది. ఎస్సై పరుగులు తీస్తుండగా ఏసీబీ టీం వెంటపడింది. సినీమా ఫక్కిలో సీన్ జరిగింది. ఎమైయిందో అంటు స్థానికులు ఆశ్చర్యపోయారు కీసర ఎస్ఐ, సీఐ . ఐదు లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. రేషన్ బియ్యం కేసులో బెయిల్ కోసం నిందితుల నుండి 10 లక్షలు కీసర సీఐ అంజనేయులు, ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి డిమాండ్ చేసారు. కీసర చెరువు వద్ద కారులో 5 లక్షలు లంచం తీసుకుంటుండగా వచ్చిన ఏసీబీ అధికారులను చూసి ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి పరుగులు తీసాడు. ఏసీబీ ఛేజింగ్ చేసి పట్టుకుంది. కెమికల్ టెస్టులు చేయించుకోకుండా ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి, సీఐ అంజనేయులు ముప్పు తిప్పలు పెట్టారు. రేషన్ బియ్యం కేసులో నిందితుల నుండి గత కొంతకాలంగా లంచం డిమాండ్ చేసి నిందితులతో ఇన్స్పెక్టర్ అంజనేయులు పని చేయించుకుంటున్నాడు. కొన్ని రోజులుగా బిర్యానీలు, కూల్డ్రింక్స్ తీసుకురావాలని సీఐ వేధింపులకు గురిచేయడంతో బాధితులు వేధింపులు తట్టుకోలేక ఏసీబీకి సమాచారం ఇచ్చాడు. చిరవకు సర చెరువు వద్ద నిమజ్జనం డ్యూటీలో వున్న ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి లంచం తీసుకుంటుండగా ఏసీబీ పట్టుకుంది.

## 11 రూపాయిల ఐవీసెట్ 235

**ముంబై** : రూ. 11 విలువైన ఐవీ సెట్‌ను రూ. 325కి విక్రయిస్తూ దాదాపు 2,800 శాతానికి పైగా లాభం దండుకోవడం.. రూ. 6.75ల సిరంజిలను రూ. 57.20కి విక్రయిస్తూ 747 శాతం మార్జిన్ వేయడం.. రూ. 40 విలువైన నెబ్యులైజర్ మాస్క్‌ను ఏకంగా రూ. 715కి విక్రయించడం.. ఇవన్నీ మహారాష్ట్ర ఫుడ్ అండ్ డ్రగ్స్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలోని 'ప్రైస్ మోనిటరింగ్ రీసోర్స్ యూనిట్' (నిర్వహించిన మార్కెట్ సర్వేలో వెలుగుచూసినగ్భ్రాంతికర విషయాలు. ఆసుపత్రుల్లో చేరిన రోగుల నుంచి వైద్య పరికరాలు, కన్స్యూమబుల్స్ పేరిట ఏ స్థాయిలో లాభార్జన జరుగుతుందో ఈ నివేదిక స్పష్టం చేసింది.: హర్యానాకు చెందిన మెడిప్లస్ సంస్థ తయారు చేసిన 'మెడిఫ్యూజన్ ఐవీ సెట్' కొనుగోలు ధర రూ. 11.05 కాగా, దానికి ఓఖీఖ రూ. 325గా ముద్రించి ఏకంగా 2,841 శాతం మార్జిన్ దండుకుంటున్నారు లైఫ్‌లాంగ్ మెడిటెక్ సంస్థ తయారు చేసిన 10 ఎశ్రీ సిరంజీ కొనుగోలు ధర రూ. 6.75 కాగా, దాన్ని రోగులకు రూ. 57.20కి విక్రయిస్తున్నారు.కెన్యులా, మాస్క్‌లు: రూ. 22.50 విలువైన ఐవీ కెన్యులాను రూ. 424కి, అలాగే రూ. 45 విలువైన నెబ్యులైజర్ మాస్క్ కిట్‌ను రూ. 652కి విక్రయిస్తున్నారు.ఇతర పరికరాలు: విన్‌జో హెల్త్‌కేర్, రోమ్‌సన్, రిబ్బెల్ వంటి సంస్థలు తయారు చేసే కథేటర్లు, నీడిల్స్ కొనుగోలు ధర కంటే 10 నుంచి 19 రెట్లు ఎక్కువ ధరకు అమ్ముడుపోతున్నాయి.ఈ అడ్డగోలు దోపిడీని మహారాష్ట్ర ఎఫ్‌డీఏ కమిషనర్ తుకారామ్ ముండే తీవ్రంగా ఖండించారు. తయారీదారులు తమ ఉత్పత్తి, రవాణా, మార్కెటింగ్ ఖర్చులు, లాభాలను కలిపిన తర్వాతే ప్రాథమిక కొనుగోలు ధర నిర్ణయమవుతుందని, దానిపై మళ్ల ఇన్ని రెట్లు ధరలు పెంచడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు.ఆసుపత్రి అత్యవసర చికిత్సలో ఉండే రోగులకు ఈ పరికరాల ధరలపై బేరమాడే అవకాశం ఉండదని, అందుకే డ్రగ్స్ ఆర్డర్ (ఆఖఅూ) 2013 పరిధిలోకి ఈ మెడికల్ పరికరాలను తీసుకొచ్చి ధరలపై పరిమితి విధించాలని కోరుతూ కేంద్ర విలేఖర రసాయనాలు, ఫార్మాస్యూటికల్స్ శాఖ కార్యదర్శికి ఆయన లేఖ రాశారు. విధానపరమైన చర్యలు తీసుకోవడం ద్వారానే ప్రజలపై పడుతున్న ఈ తీవ్రమైన ఆర్థిక భారాన్ని తగ్గించవచ్చని స్పష్టం చేశారు.

## పీచే మూడ్ లో రెబల్ గులాబీలు

**హైదరాబాద్** : తెలంగాణ రాజకీయాల్లో ఫిరాయింపుల అంశం హాట్ టాపిక్ గా ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఈ అంశంపై బీఆర్ఎస్ అధిష్టానానికి సొంత కేడర్ నుంచే తీవ్రమైన వ్యతిరేకత ఎదురవుతోంది. గతంలో పార్టీ మారిన కొందరు ఎమ్మెల్యేలు తిరిగి గులాబీ గూటికి చేరుకునేందుకు ప్రయత్నిస్తుండగా, క్షేత్రస్థాయిలో ఉండే స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాత్రం వారి రాకను బలంగా అడ్డుకుంటున్నారు.

# పోరాట స్ఫూర్తితో ఆధునిక తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి

స్వరం వినిపించిన నేల తెలంగాణ అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా ప్రాణాలకు తెగించి పోరాడిన యోధులకు పుట్టినిల్లు తెలంగాణ అని గుర్తుచేశారు. అస్తిత్వం, ఆత్మగౌరవం, హక్కుల కోసం ఈ నేల ఎప్పటికప్పుడు ప్రజా చైతన్యాన్ని రగిలించిందన్నారు. సమ్మక్క--సారలమ్మల పోరాటం నుంచి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, అలాగే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వరకు అన్యాయాన్ని ఎదిరించడం ఈ గడ్డ స్వభావం అని కితాబిచ్చారు. ఆ సుదీర్ఘ పోరాట చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానం ఉందన్నారు.



### నిజాం పాలనలో పురోగతి..

'భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చింది. కానీ అప్పటి హైదరాబాద్ రాష్ట్రం నిజాం పాలనలోనే కొనసాగింది. నిజాం పాలనలో హైదరాబాద్ పారిశ్రామిక, వ్యవసాయ, విద్య, వైద్య రంగాల్లో పురోగతి సాధించింది. నిజాం పాలనలో హైదరాబాద్ ప్రపంచస్థాయి గుర్తింపును అందుకుంది. అదే సమయంలో గ్రామీణ తెలంగాణలో భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరి, అణిచివేత తీవ్రంగా ఉండేది. చివరి దశలో రజాకార్ల దౌర్జన్యాలు ప్రజలను కల్లోలపరిచాయి. భారతదేశంలో అంతర్భాగం కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలపడింది. రావి నారాయణరెడ్డి, భీంరెడ్డి నరసింహారెడ్డి, అనభేరి ప్రభాకర్‌రావు, చాకలి ఐలమ్మ, ఆరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం వంటి ఎందరో యోధులు పోరాటాలకు నాయకత్వం వహించారు. హైదరాబాద్ ప్రజల ఆకాంక్షలు, ఉద్యమాలు, పోరాటాల నేపథ్యంలో ఆనాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో ఆపరేషన్ పోలో సైనిక చర్య చేపట్టారు. ఏడో నిజాం భారత ప్రభుత్వానికి లొంగిపోయారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాజ్యం అధికారికంగా భారతదేశంలో అంతర్భాగమైంది. అది నిజాం పాలకుల అధికారం ముగిసిన రోజు మాత్రమే కాదు. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్గం తెరుచుకున్న చారిత్రక సందర్భం. అందుకే సెప్టెంబర్ 17ను మనం 'ప్రజా పాలన దినోత్సవం'గా జరుపుకుంటున్నాం'అని రేవంత్ రెడ్డి వివరించారు.

### వరంగల్‌లో టిమ్స్ ఆసుపత్రి..

ఆరోగ్య రంగానికీ అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. 'అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తాం. వరంగల్‌లో 2,000 పడకలతో టిమ్స్ ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొస్తాం. రూ.38,595 కోట్లతో 122.9 కిలోమీటర్ల మెట్రో రెండో దశ విస్తరణకు ప్రతిపాదనలు పంపించాం. ఆదిలాబాద్, మామునూరు విమానాశ్రయాలకు అనుమతులు సాధించాం. హైదరాబాద్ ప్రజలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించాలనే లక్ష్యంతో మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు ప్రారంభించాం. 55 కిలోమీటర్ల పరిధిలో మూసీని పునరుజ్జీవింపజేస్తాం'అని తెలిపారు.

### రహదారులు అభివృద్ధికి సూచిక..

డిసెంబర్‌లో నిర్వహించే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026 సందర్భంగా ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరిస్తామని సీఎం తెలిపారు. 'ఫ్యూచర్ సిటీలో టీసీఎస్ రూ.70 వేల కోట్లతో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ నిర్మించేందుకు ముందుకు వచ్చింది. రూ.లక్ష కోట్ల పెట్టుబడితో అమెజాన్ ఇప్పటికే డేటా సెంటర్ నిర్మాణం చేపట్టింది. రీజినల్ రింగ్ రోడ్డు, గ్రీన్‌ఫీల్డ్ హైవేలు, డ్రైపోర్టులు, హైదరాబాద్--నాగపూర్, హైదరాబాద్--బెంగళూరు, హైదరాబాద్--విజయవాడ పారిశ్రామిక కారిడార్లు తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చనున్నాయి. ఆర్అండ్‌బీ పరిధిలో రూ.13 వేల కోట్లతో, పంచాయతీరాజ్ పరిధిలో రూ.6,294 కోట్లతో రహదారి పనులు చేపడుతున్నాం'అని సీఎం వివరించారు.

### సీఎం ఇంకా ఏమన్నారంటే...

తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ సగర్వంగా జీవించాలి. ఒకోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. మహిళా మార్ట్‌లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులతో మహిళల ఆదాయం పెంచుతున్నాం. మహిళను కేవలం లబ్ధిదారుగా కాకుండా.. ఆర్థిక వ్యవస్థలో భాగస్వామిగా నిలబెట్టాలన్నదే మా లక్ష్యం.

కుల, మత భేదాలు లేకుండా పిల్లలందరికీ నాణ్యమైన విద్య అందాలనే లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మిస్తున్నాం.

ప్రతి రైతు కుటుంబం సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో రూ.2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేశాం. రూ.20,616 కోట్లు విడుదల చేసి 25.35 లక్షల రైతు కుటుంబాలను అప్పుల ఊబి నుంచి బయటపడేశాం. 32 నెలల్లో వ్యవసాయం, రైతు సంక్షేమానికి దాదాపు రూ.1.72 లక్షల కోట్లు ఖర్చు చేశాం.

ఇందిరమ్మ ఇళ్ల తొలి దశలో రూ.22,500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇళ్లు మంజూరు చేశాం. ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు కేటాయించాం. రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లు మంజూరు చేశాం. హైదరాబాద్లో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇందిరమ్మ టవర్ల నిర్మాణాన్ని ప్రారంభించాం.

ప్రజల ఆరోగ్యంతో ఆడుకునే ఆహార కల్తీని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని సీఎం తేల్చిచెప్పారు. అందుకే టీజీ సేఫ్ ఏర్పాటు చేసి కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు.

# నాటి అసంఖ్యాక సవాళ్లకు హైదరాబాద్ చరిత్ర ప్రతిబింబం

-మొదటిపేజీ తరువాయి

రచయితలు, సామాజిక, రాజకీయ కార్యకర్తలు, రైతులు సహా సామాన్య పౌరులు కూడా ఈ పోరాటంలో భాగస్వాములయ్యారని గుర్తు చేశారు. ఈ క్రమంలో అనేకమంది కఠిన కారాగార వాసం, హింస, అంతులేని వ్యక్తిగత కష్టనష్టాలకు గురయ్యారని తెలిపారు. రామ్‌జీ గోండ్, తుర్రేబాజ్ ఖాన్, కొమురం భీమ్ వంటి దేశభక్తులకు ఈ సందర్భంగా ఆయన నివాళులర్పించారు. గురువారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన 79వ హైదరాబాద్ విమోచన దినోత్సవంలో రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.




### ఏకీకృత సమైక్య భారత్‌కు పటేల్ పునాది

'స్వతంత్ర భారత చరిత్రలో ఓ కీలక ఘట్టానికి హైదరాబాద్ సంస్థాన విమోచనం ముగింపు పలికింది. జాతీయ సమగ్రత, సార్వజనీనతకు బాటలు వేయాల్సిన ఆవశ్యకతను ఈ ఘట్టం మనకు గుర్తుచేస్తుంది. ఈ సంస్థాన విమోచనం ద్వారా బలమైన, ఏకీకృత సమైక్య భారత దేశానికి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దృఢమైన పునాది వేశారు. దేశ ఐక్యత కోసం పౌరులందరూ ఒకే రీతిలో ఉండాల్సిన అవసరం లేదు. భిన్న భాషలు, విభిన్న సంప్రదాయాలు, విశ్వాసాలు గలవారై ఉండవచ్చు. అదేవిధంగా భిన్న రాజకీయ అభిప్రాయాల గలవారూ ఉండొచ్చు. అంతిమంగా రాజ్యాంగం, సార్వభౌమాధికారం ప్రజలకే చెందుతాయన్న వాస్తవమే వారిని ఏకతాటిపై నిలుపుతుంది. నేటి వేడుక ఒక చారిత్రక తేదీ సంస్మరణకు మాత్రమే పరిమితం కాబోదు. ఇది భారత ప్రగతి ప్రస్థానాన్ని, దేశ సమైక్యతను సమున్నతంగా నిలిపే విలువలను గుర్తుచేసే సందర్భం.

### కేంద్ర బలగాల కీలక పాత్ర

1947--1948 మధ్యకాలంలో దేశ నిర్మాణంలో కేంద్ర బలగాలు ఎంతో కృషి చేశాయి. నక్సల్ రహిత భారత్, ప్రతి రాష్ట్రం ప్రశాంతంగా శాంతి భద్రతల సమస్యలు లేకుండా ఉండాలన్నది ప్రధాని మోదీ లక్ష్యం.. విజన్. ఇందులో భాగంగా నక్సలిజం నిర్మూలనలో కూడా ఈ బలగాలు ఎంతో కీలక పాత్ర పోషించాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో, పర్యవేక్షణలో వామపక్ష తీవ్రవాదమైన నక్సలిజం దేశంలో అంతమైంది. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలిజం పూర్తిగా కనుమరుగైన తర్వాత ఎంతో అభివృద్ధి జరుగుతోంది. రాష్ట్రంలోని యువతకు ఎన్నో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ కీలక పాత్ర పోషించారు. తర్వాత సంస్థానాల ఏకీకరణకు పటేల్ ఎనలేని కృషి చేశారు. తదుపరి తరంలో నేడు 'వికసిత భారత్--2047'దిశగా ప్రస్థానానికి ప్రధాని మోదీ సమర్థ సారథ్యం వహిస్తున్నారు..'అని ఉప రాష్ట్రపతి చెప్పారు.

### హైదరాబాద్‌కు, జోద్‌పూర్‌కు మధ్య అనుబంధం: షెకావత్

కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ మాట్లాడుతూ.. 'ఇది కేవలం స్వాతంత్ర్య దినోత్సవం కాదు..సంకల్ప దినోత్సవం. జాతీయ ఏకతా దినం. హైదరాబాద్ విమోచన దినోత్సవం నుంచి ప్రేరణ పొంది సంకల్పబద్ధంగా ముందుకు సాగి, దేశం వికసిత్ భారత్ వైపు సాగేందుకు సంకల్పం ఉపకరిస్తుంది. దేశంలో అంతే ముఖ్యమైన పరివర్తన ఇప్పుడు మోదీ నేతృత్వంలో సాగుతోంది. సర్దార్ పటేల్ సాహసోపేత 'ఆపరేషన్ పోలో'అన్యాయంపై న్యాయం సాధించిన విజయం. ఇందులో నా స్వస్థలం జోధ్‌పూర్‌కు చెందిన సైనిక యోధులు, మా పూర్వీకులు, కుటుంబీకులు కూడా పాల్గొనడం నాకెంతో గర్వకారణం. ఆ విధంగా హైదరాబాద్‌కు జోధ్‌పూర్‌కు మధ్య విడదీయరాని బంధం ఉంది. నేను ఇక్కడికి జోద్‌పూర్ ప్రతినిధిగా వచ్చా..'అని షెకావత్ అన్నారు.

### వికసిత్ భారత్ దిశగా పునరంకితం కావాలి: గవర్నర్

గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగిస్తూ..జాతీయ చరిత్రలో హైదరాబాద్ విమోచన అత్యంత విశిష్టమైన, చారిత్రాత్మక దినమని చెప్పారు. నాటి పోరాటాలు, పూర్వీకులు పడిన కష్టానష్టాలు, బలిదానాలను నేటి యువత అర్థం చేసుకుని.. ఆ అనుభవాలు, వీరసైనికుల పోరాటం, త్యాగాల పునాదిగా వికసిత్ తెలంగాణ తద్వారా వికసిత్ భారత్ సాధన దిశగా పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

### వాళ్లెందుకు పోరాడాల్సి వచ్చింది: కిషన్‌రెడ్డి

'నిజాం మంచి వాడని పాలకులు అంటున్నారు. అద్భుతమైన పాలన అందించి ఉంటే వందేమాతరం రామచంద్రరావు, భాగ్యరెడ్డి వర్మ, కొమరం భీమ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య వంటి ఎంతోమంది మహానుభావులు నిజాం అణచివేతకు వ్యతిరేకంగా ఎందుకు పోరాడాల్సి వచ్చింది?.. 'అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా నిజాంను కీర్తించిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### రజాకార్ల ఆగడాలను కప్పిపుచ్చే ప్రయత్నం: బండి

రాష్ట్రానికి చెందిన కొందరు నేతలు నిజాం గొప్పోడనే పరిస్థితి రావడం సిగ్గుచేటని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రంలో రజాకర్ల అఘాయిత్యాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

### జాతీయ జెండా ఆవిష్కరించిన ఉప రాష్ట్రపతి

తొలుత పోలీస్ అమరవీరుల స్మృతి స్థూపం వద్ద ఉప రాష్ట్రపతి నివాళులర్పించారు. జాతీయ జెండాను ఎగురవేశారు. కేంద్ర బలగాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కాగా కేంద్ర బలగాలకు సంబంధించిన 10 బృందాలు డప్పు, డోలు, కోలాటం, గుస్సాడి, శివసత్తులు, లంబాడీ, బతుకమ ?మ, పేరిణి శివతాండవం కళా, నృత్యరూపాల ప్రదర్శించాయి. ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు బేగంపేట ఎయిర్‌పోర్టులో పలువురు నేతలు, అధికారులు ఉప రాష్ట్రపతికి స్వాగతం పలికారు.

## 'మంత్రి పదవి కంటే పీసీసీ పదవే పెద్దది'

ఢిల్లీ : ఈ నెలాఖరుకు పార్టీ పదవులు, కార్పొరేషన్లు, డైరెక్టర్లు, డీసీసీ బ్యాంక్ చైర్మన్లు, డీసీసీ పదవులు భర్తీ చేస్తామని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో పలు విషయాలను పంచుకున్నారు మహేష్ కుమార్ గౌడ్. ఈ క్రమంలోనే తన మంత్రి పదవి గురించి కూడా కాస్త భిన్నంగా స్పందించారాయన. తనను ఎవరూ మంత్రి పదవి తీసుకోమని ఎవరూ అడగలేదని, అయినా మంత్రి పదవి కంటే పీసీసీ పదవే పెద్దదే అంటూ సరదాగా వ్యాఖ్యానించారు మహేష్‌గౌడ్. 'వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా నలుగురిని నియమిస్తాం. ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ, జనరల్ కేటగిరీలకే ప్రాధాన్యత. తెలంగాణ ఇంచార్జ్ ఎవరినేది అధిష్టానం నిర్ణయం. ఇచ్చిన హామీలు అమలు చేస్తాము....8 లక్షల కోట్లకు అప్పు కడుతున్నాం. కేటీఆర్ వాళ్ళ తాతలు ఇచ్చిన భూమి అంటున్నారు చూపెట్టండి. ప్రజా జీవితంలో వచ్చిన తర్వాత లెక్కలు అఫిడవిట్ లో చూపెట్టాలి. రాజకీయాలను వ్యాపారం చేస్తామంటే జనం అన్ని గమనిస్తున్నారు. అందరూ కూడా ప్రజా రాడార్‌లో ఉన్నారు. కాంగ్రెస్ దళితులను రాష్ట్ర పతులను,కేంద్రమంత్రులు చేసింది. ఇందిరాగాంధీ కోరుకున్నదే సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారు. దళితులకు భూములు ఇస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను స్వాగతిస్తున్నాం. కాంగ్రెస్ నేతల ప్రాపర్టీ ఉంటే బయట పెట్టండి.. చర్యలు ఉంటాయి. 2014 నుంచి 2025 వరకు భూ దోపిడి జరిగింది. 22ఏ కారణంగా ఎవరు ఇబ్బంది పడొద్దు అది పార్టీ పాలసీ' అని పేర్కొన్నారు.

## డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా

-మొదటిపేజీ తరువాయి

చేసింది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో లేదా పోస్టుద్వారా అర్హత ధ్రువీకరణపత్రాలు జతపరిచి ఫారం 8 సమర్పించాలని సీఈవో సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

ముఖ్యమైన తేదీలు ఇవే :

ఓట్ల నమోదుకు నోటిఫికేషన్ – సెప్టెంబర్ 28

పట్టభద్రుల ఓటరు దరఖాస్తుల స్వీకరణ – నవంబర్ 6 వరకు

ముసాయిదా ఓటరు జాబితా విడుదల – నవంబర్ 25

అభ్యంతరాల స్వీకరణ – నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు

పట్టభద్రుల తుది ఓటర్ల జాబితా విడుదల – డిసెంబర్ 30

### గ్రాడ్యుయేట్స్ ఎన్నికలపై కాంగ్రెస్ ఫోకస్

అధికార కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధమవుతోంది. తెలంగాణలోని రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి వచ్చే ఏడాది మార్చి నాటికి ఎన్నికలు జరగాల్సి ఉంది. హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్, వరంగల్--ఖమ్మం--నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎలక్షన్లు జరగాల్సి ఉంది. ప్రస్తుతం ఈ రెండు స్థానాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సురభి వాణీదేవి, తీన్మార్ మల్లన్నల పదవీకాలం 2027 మార్చి 29వ తేదీతో ముగియనుంది. అయితే ఎన్నికల ప్రక్రియకు ముందే గ్రాడ్యుయేట్ ఓటర్ల జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు తదితర ప్రక్రియలు మొదలు కావాల్సి ఉంటుంది. పట్టభద్రుల నియోజకవర్గాల ఓటర్ల జాబితా సవరణకు నవంబర్ 1 అర్హత తేదీగా ఎన్నికల సంఘం నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. 2023 డిసెంబర్‌లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత, ఈ ఎన్నికలు ప్రభుత్వ పాలనపై గ్రాడ్యుయేట్ల అభిప్రాయాన్ని ప్రతిబింబించే ఎన్నికలుగా మారే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా ఉద్యోగాలు, విద్య, నిరుద్యోగ సమస్య, ప్రభుత్వ నియామకాలు, యువతకు సంబంధించినటువంటి అంశాలు గ్రాడ్యుయేట్? ఎమ్మెల్సీ ఎన్నికల్లో కీలకంగా మారే అవకాశం ఉంది. దీంతో ఈ రెండు స్థానాలను హస్తం పార్టీ, ప్రభుత్వం రెండూ కూడా ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఇప్పటి నుంచే అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించినట్లుగా ఆ పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. నల్గొండ--ఖమ్మం--వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో గత ఎన్నికల సమీకరణాలు కీలకంగా మారాయి.

## ఫామ్ హౌస్‌లో సగానికిపైగా స్వాధీనం ఖాయం?

**మెదక్, హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో గత దశాబ్ద కాలంగా అత్యంత ఆసక్తికరమైన, అంతకుమించి రహస్యమైన కేంద్రం ఏదైనా ఉందంటే అది సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్. ప్రారంభంలో కొద్దిపాటి ఎకరాల విస్తీర్ణంలో, కేవలం రెండు అంతస్తుల సాధారణ గెస్ట్‌హౌస్‌తో మొదలైన ఈ వ్యవసాయ క్షేత్రం.. కాలక్రమేణా వేల మీటర్ల పొడవాటి ప్రహరీ గోడలు, పటిష్టమైన నిఘా వ్యవస్థ, అత్యాధునిక రాజభవన సముదాయాలతో ఒక అభేద్యమైన కోటలా రూపాంతరం చెందింది. పార్టీలో సీనియర్ మంత్రులు, ఎమ్మెల్యేలకు సైతం కేవలం ప్రవేశ ద్వారం వద్ద నిర్మించిన షెడ్డు వరకే అనుమతి ఉంటుంది. లోపల కనుచూపు మేరలో విస్తరించి ఉన్న ఆకుపచ్చని తోటలు, నిర్మాణాల లోగుట్టు సొంత పార్టీ శ్రేణులకు కూడా చిక్కేది కాదన్నది బహిరంగ సత్యం. పాలనా పగ్గాలు చేతిలో ఉన్నప్పుడు ఫామ్‌హౌస్ కేంద్రంగా సాగిన పాలన పై నిరంతరం ఎదురుదాడి చేసిన విపక్షాలకు, అది ఎప్పుడూ ఒక ఛేదించలేని రహస్య కేంద్రంగానే మిగిలిపోయింది.ఈ సుదీర్ఘ మిస్టరీకి తెరదించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా విచారణాస్త్రం సంధించడంతో ఎర్రవల్లి కోట చుట్టూ ఉన్న పొగమంచు వీడబోతోంది. కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం అసలు పరిమాణం ఎంత? అందులో కేసీఆర్ స్వయంగా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్న భూమి ఎంత? కౌలు పేరిట చేజిక్కించుకున్నది ఎంత? బినామీల పేరిట చుట్టుపక్కల విస్తరించిన భూభాగం ఎంత? అన్న లెక్కలు తేల్చేందుకు ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఫామ్‌హౌస్ పరిధి సుమారు 700 ఎకరాలకు పైగా విస్తరించి ఉందని, అందులోనే ఏకంగా 340 నుంచి 388 ఎకరాల మేర అసైన్డ్, ప్రభుత్వ భూమి కలిసిపోయి ఉందన్న రేవంత్ ఆరోపణలతో అధికార యంత్రాంగం సమగ్ర భూ సర్వేకు నడుం బిగించింది. జిల్లా కలెక్టర్, రెవెన్యూ విభాగాలకు 30 రోజుల స్పష్టమైన డెడ్‌లైన్ విధించడం ఈ విచారణ తీవ్రతను స్పష్టం చేస్తోంది.ఇది కేవలం ఒక రాజకీయ నాయకుడి ఆస్తిపాస్తుల పరిశీలన మాత్రమే కాదు. ల్యాండ్ సీలింగ్ చట్టం, ధరణి పోర్టల్ సమగ్రతపై జరుగుతున్న అతిపెద్ద న్యాయ–పరిపాలనా పరీక్ష. తెలంగాణ అగ్రికల్చర్ ల్యాండ్ సీలింగ్ చట్టం ప్రకారం ఒక కుటుంబ యూనిట్‌కు గరిష్ట పరిమితి ఉండగా, కేసీఆర్ కుటుంబం అధికారికంగానే దాదాపు 439 ఎకరాలను ఎలా కలిగి ఉందన్న సాంకేతిక చిక్కును కాంగ్రెస్ ప్రభుత్వం లేవనెత్తుతోంది. అంతేకాకుండా, గత ప్రభుత్వ హయాంలో ధరణి ద్వారా రికార్డులను నిషేధిత జాబితా నుంచి తొలగించారా? స్థానిక రైతుల వద్ద నుంచి తీసుకున్న భూములకు చట్టబద్ధమైన బదలాయింపులు జరిగాయా? లేక అధికార బలాన్ని అడ్డం పెట్టుకుని హద్దులు విస్తరించారా? అనే అంశాలపై డ్రోన్ సర్వేలు, పాత పహాణీల రికార్డులు పరిశీలిస్తే విస్తుపోయే వాస్తవాలు వెలుగుచూసే అవకాశముంది.ఒకవేళ విచారణలో ప్రభుత్వ, అసైన్డ్ భూముల ఆక్రమణ నిజమని తేలితే, వాటిని వెంటనే స్వాధీనం చేసుకుని దళిత, పేద వర్గాలకు పంచుతామన్న ప్రభుత్వ ప్రకటన బీఆర్ఎస్ అధినేతను ఆత్మరక్షణలోకి నెడుతుంది. ఇన్నాళ్లూ ప్రగతిశీల వ్యవసాయం , ఆధునిక సేద్యం పేరుతో ప్రచారం చేసుకున్న మోడల్ ఫామ్‌హౌస్ వెనుక అసలు కథ ఏమిటన్నది ఇప్పుడు అధికారిక డాక్యుమెంట్ల సాక్షిగా బట్టబయలు కానుంది. రేవంత్ ప్రభుత్వం వేసిన ఈ దూకుడు అడుగుతో, దశాబ్ద కాలంగా ఎవరికీ అంతుచిక్కని కేసీఆర్ ఫామ్‌హౌస్ రహస్యాలు ప్రజాక్షేత్రంలో బట్టబయలయ్యే ఘట్టం సమీపించినట్లే కనిపిస్తోంది.

## మోడీ జీవితంలో అరుదైన రికార్డ్స్

**న్యూఢిల్లీ :** సెప్టెంబర్ 17న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. వీటిలో మొదటిది ఢిల్లీతో సహా పలు రాష్ట్రాల్లో 'సేవా సంకల్ప అభియాన్' (సేవా సంకల్ప ఉద్యమం). ఈ సందర్భంగా రోడ్లు, మురుగునీటి పారుదల, విద్య, విద్యుత్ వంటి పలు ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు. అంతేకాకుండా ప్రధాని మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని, ఢిల్లీలోని 'దర్భవాయి మార్గం' (కర్తవ్య మార్గం) వెంబడి 1.25 లక్షల ఆశీర్వాద దీపాలను వెలిగించారుప్రధాని మోదీ రాజకీయ జీవితం విషయానికి వస్తే, ఆయన అక్టోబర్ 2001 నుండి మే 2014 వరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 2014 నుండి భారతదేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. 2014లో లోక్‌సభ ఎన్నికలలో గెలిచి ఆయన తొలిసారి ప్రధానమంత్రి అయ్యారు. ఈ పరంపర ఇప్పటికీ కొనసాగుతోంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి చెందిన కొన్ని ముఖ్యమైన రికార్డులు, విజయాలను పరిశీలిద్దాం.

వరుసగా అత్యధిక కాలం పనిచేసిన ఎన్నికైన ప్రధానమంత్రి రికార్డు: 2026 జూన్ 10న, ప్రధానమంత్రి మోదీ వరుసగా 4,399 రోజుల పాటు ప్రధానమంత్రిగా పనిచేసి, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 4,398 రోజుల రికార్డును అధిగమించారు. దీంతో ఆయన అత్యధిక కాలం పనిచేసిన ఎన్నికైన ప్రధానమంత్రి అయ్యారు.

ప్రభుత్వాధినేతగా సుదీర్ఘ పదవీకాలం: 7 అక్టోబర్ 2001న నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుండి ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానమంత్రిగా మొత్తం సుమారు 25 సంవత్సరాల పాటు ప్రభుత్వాధినేత పాత్రను పోషించారు. వరుసగా మూడు లోక్‌సభ ఎన్నికలలో విజయం: 2014 నుండి నరేంద్ర మోదీ వరుసగా మూడు సార్వత్రిక ఎన్నికలలో తన పార్టీ, కూటమికి నాయకత్వం వహించారు. ఈ ఎన్నికల తరువాత ఆయన వరుసగా మూడవసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. దీంతో లోక్‌సభలో ఆయనకు ఇది వరుసగా మూడవ విజయం. గుజరాత్‌కు అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన రికార్డు: నరేంద్ర మోదీ అక్టోబర్ 2001 నుండి మే 2014 వరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఈ కాలంలో, ఆయన నాయకత్వంలో బీజేపీ రాష్ట్రంలో వరుస ఎన్నికల విజయాలను సాధించింది. విదేశీ పురస్కారాల రికార్డు: ప్రధానమంత్రి మోదీ వివిధ దేశాల నుండి 30కి పైగా ప్రతిష్టాత్మక పురస్కారాలను అందుకున్నారు. విదేశాల నుండి ఒక భారత ప్రధానమంత్రికి లభించిన అత్యధిక విదేశీ పురస్కారాలు ఇవే. వీటిలో సియోల్ శాంతి బహుమతి, ఫిలిప్ కోట్లర్ ప్రెసిడెన్షియల్ అవార్డు, ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్ అవార్డు (ఆఫ్ఘనిస్తాన్ అత్యున్నత పౌర పురస్కారం), సౌదీ అరేబియా రెండవ అత్యున్నత పౌర పురస్కారం, ఈజిప్ట్ అత్యున్నత పౌర పురస్కారం వంటివి ఉన్నాయి.

# సినిమా రిలీజ్ తర్వాత జడల్ అని పిలుస్తారు



'ప్రేక్షకులకు గొప్ప మాస్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా 'ది ప్యారడైజ్'. ఈ సినిమా ఎంత అద్భుతంగా ఉంటుందో ఈ నెల 24న చూస్తారు. చాలా స్ట్రాంగ్ ఎమోషన్స్‌తో దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఈ సినిమా తీశారు. నా గత చిత్రాలకు తమిళ ప్రేక్షకులు మంచి సపోర్ట్ ఇచ్చారు. నా కెరీర్‌లో ఇంత కష్టపడ్డ సినిమా లేదు. కచ్చితంగా ఈ సినిమా కూడా మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. ఇప్పుడు మీరంతా నన్ను 'నాని' అని పిలుస్తున్నారు. రేపు ఈ సినిమా విడుదలయ్యాక అంతా 'జడల్' అని పిలుస్తారు. సుబ్బుగా చేసిన కయాదు లోహర్, కీర్తి సురేశ్ క్యామియో.. అనిరుధ్ సంగీతం ఈ సినిమాను నెక్స్ట్ లెవల్లో నిలబెట్టాయి' అని అగ్ర కథానాయకుడు నాని అన్నారు. ఆయన హీరోగా రూపొందిన పీరియడ్ యాక్షన్ చిత్రం 'ది ప్యారడైజ్'. కయాదు లోహర్ కథానాయిక. మోహన్‌బాబు ప్రత్యేక పాత్ర పోషించారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో చెరుకూరి సుధాకర్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 24న ప్రపంచవ్యాప్తంగా పానిండియా స్థాయిలో విడుదల కానున్నది. ఈ సందర్భంగా గురువారం చెన్నైలో నిర్వహించిన ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో నాని మాట్లాడారు. ప్యారడైజ్ ఓ రెవల్యూషనరీ ఫిల్మ్ అని, నాని ఇందులో రెబల్‌గా కనిపిస్తారని, తన ప్రాంతం కోసం, ఉనికి కోసం, ప్రజల కోసం , తల్లి కోసం తను ఎలా పోరాడాడు అనేది ఇందులో ప్రధానాంశమని దర్శకుడు శ్రీకాంత్ ఓదెల అన్నారు. ఈ సినిమాను తమిళంలో విడుదల చేస్తున్న స్వరూప్ కూడా మాట్లాడారు.



# పవర్‌ఫుల్ పోలీస్ ప్రేమ్‌రాజ్

అగ్ర కథానాయకుడు సూర్య నటిస్తున్న తాజా చిత్రం 'సీన్'. జితు మాధవన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఝగారం స్టూడియోస్, 2డీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై జ్యోతిక, సూర్య నిర్మిస్తున్నారు. దీపావళి కానుకగా నవంబర్ 6న ప్రేక్షకుల ముందుకురానుంది. గురువారం టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇందులో డీఎస్పీ ప్రేమ్‌రాజ్‌గా శక్తివంతమైన పాత్రలో కనిపించారు సూర్య. యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. కమాండింగ్ బాడీ లాంగ్వేజ్, పంచ్‌లతో కూడిన సంభాషణలతో సూర్య తనదైన మేనరిజమ్స్‌తో ఆకట్టుకున్నారు. నజ్రియా నజీమ్, ఆనంద్‌రాజ్, లాల్, రాజ్‌ప్రియాన్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# మహేశ్‌బాబుతో భన్సాలీ సినిమా?

అగ్ర హీరో మహేశ్‌బాబుతో ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ ఓ చిత్రానికి సన్నాహాలు చేస్తున్నారా? అంటే ఔననే అంటున్నాయి బాలీవుడ్ వర్గాలు. సంజయ్‌లీలా భన్సాలీ ఇటీవలే మహేశ్‌బాబుని కలిసి కథ చెప్పారని మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. భన్సాలీ శైలి భారీ సెట్లు, గ్రాండ్ విజువల్స్, బలమైన భావోద్వేగాలతో సాగే పీరియాడిక్ కథ ఇదని ప్రచారం జరుగుతున్నది. గతంలో కూడా అల్లు అర్జున్, ఎన్టీఆర్, రామ్‌చరణ్ వంటి అగ్ర హీరోలతో సంజయ్‌లీలా భన్సాలీ సినిమా చేయొచ్చనే వార్తలొచ్చాయి. అయితే ఇవేవీ కార్యరూపం దాల్చలేదు. ఈ నేపథ్యంలో మహేశ్‌బాబు-భన్సాలీ ప్రాజెక్ట్‌పై జరుగుతున్న ప్రచారం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రస్తుతం మహేశ్‌బాబు 'వారణాసి'పైనే తన దృష్టిని కేంద్రీకరించారు. ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్‌లో విడుదలకు సిద్ధమవుతున్నది. ఇక సంజయ్‌లీలా భన్సాలీ 'లవ్ అండ్ వార్' చిత్రం జనవరిలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ రెండు చిత్రాలు పూర్తయ్యాకే మహేష్‌బాబు-సంజయ్‌లీలా భన్సాలీ సినిమాపై స్పష్టత వస్తుందంటున్నారు.

# వేవేల ఊహలే చూపినా..



టిను ఆనంద్, ఉపేంద్ర, జార్జ్ మరియన్, అక్షయ్, విష్ణు తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న న్యూ ఏజ్ క్రైమ్ కామెడీ చిత్రం 'బా బా బ్లాక్‌షీప్'. గుణి మంచికంటి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వేణు దోనెపూడి నిర్మిస్తున్నారు. అక్టోబర్ 9న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇటీవల ఈ సినిమా నుంచి 'వేవేల ఊహలే చూపినా...' పాటను అగ్ర దర్శకుడు అనిల్ రావిపూడి విడుదల చేశారు. ఎలక్ట్రానిక్ కిలి, ఆర్కాడో సంగీతాన్నందించిన ఈ పాటను కిట్టు విస్సాప్రగడ రచించారు. మేఘాలయా రాష్ట్రంలోనే మొత్తం చిత్రీకరణ జరిపామని, ఇంట్రెస్టింగ్ క్రైమ్ ఎలిమెంట్ నేపథ్యంలో ఆకట్టుకుంటుందని మేకర్స్ తెలిపారు.

# సంక్రాంతికి వచ్చేది కాకానే.. మరి విశ్వంభర పరిస్థితేంటి?



మెగాస్టార్ చిరంజీవి హీరోగా వస్తోన్న మూవీ కాగా. ఈ సినిమాకు బాబీ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో సత్యం అనే పాత్రలో చిరు నటిస్తున్నారు. వెంకట్ కె. నారాయణ నిర్మిస్తున్న ఈ సినిమా సంక్రాంతి సందర్భంగా జనవరి 13న విడుదల కానుంది. ఇప్పటికే రిలీజ్ తేదీని అఫీషియల్‌గా ప్రకటించారు మేకర్స్. తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంలో ఈ సినిమా కథనం సాగనుంది. అయితే చిరంజీవి నటించిన మరో మూవీ విశ్వంభర. ఈ ఏడాదిలోనే రిలీజ్ కావాల్సిన ఈ చిత్రం ఇప్పటి వరకు విడుదలకు నోచుకోలేదు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో నిలపాలని మేకర్స్ భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ముందుగానే డేట్ ప్రకటించిన కాకా వాయిదా పడనుందనే టాక్ వినిపించింది. దీంతో కాకా నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ ఫుల్ క్లారిటీ ఇచ్చింది. కాకా విడుదల తేదీలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేసింది. వచ్చే సంక్రాంతి కానుకగా జనవరి 13న రిలీజ్ చేస్తామని అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ సినిమాలోని ఫస్ట్ సింగిల్ త్వరలోనే విడుదల చేయనున్నట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. దీంతో కాకా వాయిదా పడుతుందన్న వార్తలకు చెక్‌పడింది. మరి విశ్వంభర రిలీజ్ ఎప్పుడనేది క్లారిటీ రావాల్సి ఉంది. కాగా.. ఈ చిత్రంలో అనస్వర రాజన్, నివేతా పేతురాజ్, సునీల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512